VISALAANDHRA, VIJAYAWADA—Phone No. 376

రిజిస్టర్డు నెం. 6097. 4 పేజీలు : ఒక అణా

"ఫర్ ఎ లాస్టింగ్ పీస్ - - - ఫర్ ఎ పీపుల్స్ డెమోక్రసీ"

[ప్రపంచంలోని 19 భాషలలో ప్రతిరూపం పొందుతూ కొనసాగుతున్న పత్రిక]

ఇండ్లీషు. ప్రతి సంవత్సరం చందా 4 రూపాయలు మాత్రమే.

ఈ ప్రతి అడ్రసును మార్చాలంటే పోస్టాఫీసు బుకాయిస్తున్నందున నుండి మీకు పోస్టు చేయబడుతుంది.

పీపుల్స్ పబ్లిషింగ్ హౌస్ లిమిటెడ్, బొంబాయి - 4

విశాలాంధ్ర

705302

సంపుటి 2 ★ విజయవాడ : మంగళవారం; మే 19, 1953 ★ సంచిక 62

క్రైస్తవ మత ప్రచారకుల చర్యలు

నాగపూరు మధ్యప్రదేశ ప్రభుత్వం నియమించిన కమిటీ నివేదిక

న్యూఢిల్లీ, మే 18

క్రైస్తవ మత ప్రచారకుల చర్యలను పరిశీలించేందుకు మధ్య ప్రదేశ ప్రభుత్వం ముగ్గురు సభ్యులతో ఒక కమిటీని నియమించింది. నాగపూర్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ నియోగీ అధ్యక్షతన నియమితమైన ఈ కమిటీకి అధ్యక్షులుగా పనిచేశారు. మిగతా సభ్యులు శ్రీ యస్. గుప్త మరియు సభ్యులు.

అమెరికా నుండి 60 కోట్ల డాలర్లకై ప్రధాని నెహ్రూ యాచన

సగం గోధుమరూపంలో పంపవచ్చునని సూచన

"న్యూయార్కు పోస్టు" పత్రిక వెల్లడి

న్యూయార్కు, మే 16

"సాధ్యమైనా 20 కోట్ల డాలర్ల చొప్పున వచ్చే 3 ఏండ్లు ఇండియాకు ఆర్థికంగా సహాయపడాలని" నెహ్రూ అమెరికాను అభ్యర్థించినట్లు "న్యూయార్కు పోస్టు" వెల్లడి చేసింది.

"న్యూయార్కు పోస్టు" వాషింగ్టన్ విలేఖరి తనకీ విషయాన్ని అమెరికా విదేశాంగ వ్యవహార సమితిలోని కొందరు సభ్యులు తెలియజేశారన్నాడు. ఆ సభ్యులు కొన్ని వారాల క్రితమే నెహ్రూతో మంతనాలు సల్పి వచ్చారని కూడా ఇతడు వెల్లడి చేశాడు.

ఈ సహాయంలో సగం గోధుమ రూపంలో ఉన్నా అంగీకారమేనని నెహ్రూ చెప్పినట్లు 'న్యూయార్కు పోస్టు' ప్రకటించింది.

"ఈ దేశంలో (అమెరికాలో) ధాన్యం విపరీతంగా నిలవవుండిపోతూ వుందనీ, ఇండియాకు ఆ ధాన్యం పంపించి దాని బెడద అమెరికా వదలించుకో వచ్చునని, ఇండియాలో నోట్ల మువ్వురాన్ని అణచడంలో ఆ ధాన్యం ముఖ్యమైన పాత్ర వహించగలదనీ నెహ్రూ అన్నాడు.

నెహ్రూ ఇంకా ఇలా అన్నట్లు ఆ పత్రిక వ్రాసింది.

"హిట్లర్ రష్యాపై దాడి చేసిన తర్వాత, బ్రిటిషువాళ్ళు కమ్యూనిస్టుల పట్ల స్నేహ వైఖరిని ప్రదర్శించారు. బ్రిటిషువాళ్ళ ఆ పాలసీవల్ల మాదేశంలో కమ్యూనిస్టులకు ప్రోద్బలం కల్గింది. కమ్యూనిస్టులు తిమను బలపరచుకోడానికి అది దారితీసింది.

"కొన్ని సంవత్సరాల వరకు భవిష్యత్తులో, ప్రపంచంలో ఎటూ మ్రొగ్గకుండా ఉండటమే ఇండియా ఆశయం. అందువల్ల ప్రపంచ ప్రజలకు అవసరమైన విషయాలలో, వారాకాంక్షించే విషయాలలో ప్రజాతంత్ర పద్ధతియే ఉత్తమ ఫలితాలనిస్తుందని వారు తెలుసుకోడానికి అవకాశం ఉంటుంది."

పట్టాభిషేక విందు డి వెలరా బహిష్కరణ

డబ్లిన్, మే 17

ఐర్లాండు ప్రధానమంత్రి డి వెలరా ఎలిజబెత్తురాణి పట్టాభిషేక విందులో పాల్గొనడానికి నిరాకరించాడు. ఐర్లాండులోని బ్రిటిషు రాయబారి సర్ వాల్టర్ హేంకిన్సన్ బ్రిటిషు రాణి పట్టాభిషేక సందర్భంలో జూన్ 2 న విందు చేస్తున్నాడు. ఈ విందుకు తాను కూడా హాజరు కాజాలమని ఐర్లాండులోని రాజకీయ పార్టీలన్నీ కూడా తెలియపరిచాయి. ఇప్పటికీ రాణీగారి బిరుదావళిలో ఉత్తర ఐర్లాండు పేరును ఉంచినందుకు నిరసనగా వీరీ నిర్ణయానికి వచ్చారు.

లండన్‌లోని భారత భవనం ముందు బ్రిటిష్ కిరీట చిహ్నాలు

శ్రీ భూపేష్‌గుప్త నిరసన

న్యూఢిల్లీ, మే 16

లండన్‌లోని భారత ప్రభుత్వ భవనం ముఖద్వారంలో బ్రిటిష్ కిరీట చిహ్నాలను ప్రదర్శించు తున్నందుకు నేడు స్టేట్స్‌మన్ పార్లమెంట్‌లో కమ్యూనిస్టు పార్టీ ఉపనాయకుడు శ్రీ భూపేష్ గుప్త నిరసన ప్రకటించారు.

కౌన్సిల్ మామూలు కార్యకలాపాలు ప్రారంభం కాకమునుపు శ్రీ గుప్త పై ప్రసక్తి తెచ్చి, తాను ఇటీవల నల్గినపుడు భారత భవనంముందు పై చిహ్నాలను చూచినట్లు తెలిపారు. ఇండియా రిపబ్లికన్ హోదాకు ఇది భంగకర మన్నారు.

బ్రిటన్‌లో ఈ సందర్భంలో తాను తీసుకున్న ఫోటోలను సభవారి ముందుంచుతూ, ఈ విషయమై విచారణ జరపవలసిందిగా శ్రీ గుప్త ప్రభుత్వాన్ని కోరారు.

అర్జంటైనా అధ్యక్షుని హత్యా ప్రయత్నం

బ్యూనోస్ ఎయిర్స్, మే 17

అర్జంటైనా అధ్యక్షుడు పెరన్‌ను అతని అంగరక్షకుని, మంత్రివర్గ సమావేశం జరుగుతుండగా హత్యచేయడానికి "దౌర్జన్యవాద మూకలు" చేసిన కుట్రను పోలీసులు విచ్ఛిన్నంచేశారని - ఫెడరల్ జడ్జి ఒకడు బయటపెట్టాడు.

దౌర్జన్యవాదులు మూడు కార్లలో మంత్రివర్గ సమావేశం జరిగే భవనానికి వెళ్ళి, చేతి బాంబులు విసరి కొందరు ముందుకు దూరబడాలనీ, తిక్కవారు చిన్న మెషిన్‌గన్‌లతో తిరోగమనం సాగించాలనీ నిశ్చయించుకున్నారు.

అర్జంటైనా నాయకులను నంపిన తర్వాతి ఒకానొక విమానాశ్రయానికి వెళ్లి, అక్కడ తమ కోసం సిద్ధంగా ఉన్న ఉరుగ్వే విమానంలో వెళ్ళిపోదలచారు. దేనినిబట్టి స్థానిక దౌర్జన్యవాదులకు విదేశీ ఏజంట్లకు సంబంధం స్పష్టం అవుతుంది అని ఆ జడ్జి అన్నాడు.

సూయజ్‌లో నౌకల సంఘట్టన

సూయజ్, మే 17

నేడిక్కడ ఒక ఈజిప్షియన్ పెట్రోలు బోటు 9579 టన్నుల ప్రమాణంగల స్వీడిష్ నౌక ఢీకొన్నాయి. తత్ఫలితంగా ఈజిప్షియను బోటు మునిగిపోయింది. అందుకని ఈ సంఘటనపై విచారణ జరిపే నిమిత్తం స్వీడిష్ నౌకను సూయజ్ కాలువలో నే నేడాపేశారు.

అభాతముఖద్వారంలో ఈ రెండు నౌకలు ఢీకొన్నాయి. స్వీడిష్ నౌకకు కొద్దిగా జెబ్బతగిలింది. మునిగిపోయిన నౌకలో వున్న 110 మంది నావికులూ సురక్షితంగా ఒడ్డుకు చేర్చబడ్డారు.

ఈ ఢీకొనడానికి కారకు లెవరో ఏ నౌకది తప్పో ఈజిప్టు కాళాఖావారు విచారణ జరుపుతున్నారు.

ఢిల్లీ కిజస్టిస్ మిశ్రా పయనం

బళ్ళారి తాలూకా భవితవ్యం పై రిపోర్టు రచన పూర్తి అయిందని న్యాయమూర్తి ప్రకటన

హైద్రాబాద్, మే 18

బళ్ళారిజిల్లా భవితవ్యంపై విచారణ జరిపిన జస్టిస్ లక్ష్మీశంకరమిశ్రా నేడిక్కడనుంచి ఢిల్లీ వెడుతూ, బళ్ళారి తాలూకాపై తనరిపోర్టు రచన పూర్తిఅయిందని, సాధ్యమైతే నేడే దానిని ఢిల్లీలో ఇండియాప్రభుత్వానికి సమర్పించగలనని చెప్పారు.

శ్రీ లక్ష్మీశంకర్ మిశ్రా బళ్ళారి తాలూకా భవితవ్యంపై మే 1 నుంచి బళ్ళారిలో విచారణ జరిపి, మే 11 న హైద్రాబాద్ తిరిగివచ్చారు. ఆయన నేటి ఉదయం ఇక్కడనుంచి విమానంలో ఢిల్లీ పయనమై వెళ్ళారు.

విమానాశ్రయంలో జస్టిస్ మిశ్రా పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, బళ్ళారి తాలూకా భవితవ్యంపై తన రిపోర్టు రచన పూర్తి చేశానని, సాధ్యమైతే నేడే ఢిల్లీలో దానిని ఇండియా ప్రభుత్వానికి సమర్పించగలననిచెప్పారు.

తన రిపోర్టులో చేసిన సిఫారసులను వెల్లడించడానికి శ్రీ మిశ్రా నిరాకరించారు.

సోషలిస్టుపార్టీ సహకారంతో సంజీవరెడ్డిగారు రాయబారాలు సాగించుతున్నారు.

శాసనసభా కాంగ్రెసుపార్టీలలో అనుబంధసభ్యులను జేర్చుకోవడం విషయంలో విధించవలసిన షరతులను గురించికూడా కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు ఒక నిర్ణయానికి వచ్చింది. అనుబంధ సభ్యులుగా జేర్చుకోడానికి పార్టీ నాలుగింట మూడు వంతులు మెజారిటీ ఉండాలి. అయితే అలాంటి మెజారిటీ లేని పక్షంలో పార్లమెంటరీబోర్డు అనుమతికి పంపించవలసి యుంటుంది.

స్టేట్స్ కౌన్సిల్లో గోపాలస్వామి అయ్యంగార్ స్థానంలో శ్రీ వి. కె. కృష్ణమీనన్ నామినేషన్‌ను బోర్డు ఆమోదించింది.

రాష్ట్రాల పునర్విభజన విషయంలో రాష్ట్రాల్లో కాంగ్రెసుపార్టీలు పరస్పర విరుద్ధమైన తీర్మానాలు చేసిన సందర్భంలో ఎలాంటి చర్యను తీసుకోవాలన్న సమస్యను ఈవేళ బోర్డు చర్చించలేదు.

ఢిల్లీలో తీవ్రమైన గాలిదుమారం

న్యూఢిల్లీ, మే 17

ఢిల్లీలో ఈవేళ ఉదయం తీవ్రమైన గాలి దుమారం లేచింది. తత్ఫలితంగా విమాన రాకపోకలను బంద్ చేయవలసి వచ్చింది.

గాలి 44 మైళ్ళ వేగంతో వీచింది. దుమ్ము దుమారం ఉదయం 8.20 గంటలకే ప్రారంభమైంది.

సోవియటు విధానంలో మార్పు లేదట

స్టీవెన్సన్ ప్రకటన

లాహోర్, మే 17

సోవియటు విదేశాంగ విధానంలో మార్పేమీ లేదంటూ, అమెరికా అధ్యక్ష పదవికి పోటీజేసి ఓడిపోయిన అడ్లాయ్ స్టీవెన్సన్ పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రకటించాడు.

"ఎత్తుగడలలో మార్పేగాని వ్యూహంలో మార్పులేదు."

ఆగ్నేయాసియాలో అమెరికా విధానాన్ని మీరు బలపరుస్తారా అని ప్రశ్నించగా, "అవును. మార్పుంటుందని మీరెందుకు ఊహిస్తున్నారు" అని అన్నాడు.

"1946 మొదలుకొని కమ్యూనిస్టులు మలయా, ఇండోచైనా బర్మా, ఇండోనీషియాలలో యుద్ధాలు సాగించారు. కాని ఎక్కడా జయించలేదు. వారి విజయాలు అంత చెప్పుకోదగినవని నేననుకోను"

మరో ప్రశ్నకు సమాధానం చెబుతూ ఆసియాలో కమ్యూనిస్టులకు ఎక్కువ ప్రోత్సాహం చైనానుండి వచ్చిందనీ, వారుత్సాహం పొందుతున్నది చైనానుండి అనీ అన్నాడు.

స్టీవెన్సన్ కరాచీనుండి నేడిచ్చటకు వచ్చాడు. ఇక్కడనుండి పెషావర్‌కు వెళ్లుతున్నాడు.

ఆంధ్రలో మంత్రివర్గ స్థాపనకు చర్యలు

సంజీవ రెడ్డిగారికి స్నేహపునివ్వడానికి కాంగ్రెసు పార్టీ నిర్ణయం

న్యూఢిల్లీ, మే 17

ఆంధ్రరాష్ట్రంలో మంత్రి వర్గాన్ని ఏర్పరచే సందర్భంలో కాంగ్రెసు శాసన సభానాయకుడు శ్రీ సంజీవ రెడ్డిగారు యితరపార్టీలతో జరుపుతున్న రాయబారాలను ఈవేళ సమావేశమైన కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు ఆమోదించింది.

ఆంధ్రలోని "ప్రత్యేక పరిస్థితుల" కారణంగా ఈ విషయంలో శ్రీ రెడ్డిగారికి పూర్తి స్వేచ్ఛ యివ్వడానికి పార్లమెంటరీ బోర్డు నిశ్చయించింది.

ఆంధ్రలోని లోక్‌పార్టీ సభ్యులు యిప్పటికే కాంగ్రెసుపార్టీలో ఆనుబంధ సభ్యులుగా చేరారు. ఇంక ప్రజా పార్టీకి ప్రాధాన్యత ముంది.

ఢిల్లీ లో తీవ్రమైన గాలిదుమారం

న్యూఢిల్లీ, మే 17

ఢిల్లీలో ఈవేళ ఉదయం తీవ్రమైన గాలి దుమారం లేచింది. తత్ఫలితంగా విమాన రాకపోకలను బంద్ చేయవలసి వచ్చింది.

గాలి 44 మైళ్ళ వేగంతో వీచింది. దుమ్ము దుమారం ఉదయం 8.20 గంటలకే ప్రారంభమైంది.

ప్రపంచ సమస్యల పరిష్కారానికి అగ్రరాజ్యాల సమావేశం

అవసరాన్ని బలపరచుతూ వర్కింగ్ కమిటీ తీర్మానం

న్యూఢిల్లీ, మే 17

ప్రపంచ సమస్యలకు పరిష్కార మార్గాన్ని కనుగొనే దృష్టితో అగ్రరాజ్యాల నాయకులు కలుసుకొని సంప్రతించాలన్న భావాన్ని బలపరచుతూ ఈవేళ కాంగ్రెసు వర్కింగ్ కమిటీ ఒక తీర్మానం చేసింది.

రెండురోజులుగా సమావేశమవుతున్న కాంగ్రెసు వర్కింగ్ కమిటీ ఈ సందర్భంలో ఒక తీర్మానం చేస్తూ "అంతర్జాతీయ పరిస్థితిలో మంచి కనుమలంగా మార్పు వచ్చినందుకూ, అగ్రరాజ్యాలమధ్య ఉద్రిక్త పరిస్థితి తగ్గినందుకూ తన హర్షాన్ని వెలిబుచ్చింది.

దూరప్రాచ్యంలో యుద్ధవిరమణకూ, శాంతియుత పరిష్కారానికి జరుగుతున్న సంప్రతింపులు త్వరలోనే జయప్రదం కాగలవనే ఆశాభావాన్ని ఆ తీర్మానం ప్రకటించింది.

ఆ తీర్మానంలో యింకా యిలా ఉంది:

"పరిష్కారానికి నిరోధకంగా ఉన్న ప్రతిబంధక పెద్ద అడ్డంకీ నేడు తొలగిపోయింది. సంప్రతింపులు ఎలా జరగాలన్న విషయంలో మాత్రమే కొద్దిగా కష్టమున్నట్లు కనపడుతోంది. అల్పంగా ఉన్న యిలాంటి చిన్న అభ్యంతరాలు పరిష్కారానికి అడ్డు కాకుండా చూసుకోవాలి."

జాతివిద్వేష నిరసన

మధ్యప్రాచ్య దేశాల్లోని పరిస్థితుల పట్ల ముఖ్యంగా జాతి విద్వేష పరిస్థితికి తన గాఢ విచారాన్ని వెలిబుచ్చుతూ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ యిలా పేర్కొన్నది:

"సిద్ధాంతంలోనూ, ఆచరణలోనూ జాతుల సమానతకు కాంగ్రెసు ఎల్లప్పుడూ ప్రాధాన్యతే యిస్తూ వచ్చింది. వలస దేశాల్లో స్వాతంత్ర్యాభివృద్ధి స్వేచ్ఛాయుతంగా సంధులు వర్ధిల్లాలని కోరుతూ వచ్చింది.

"ఒక జాతిపైనమరో జాతి ఆధిపత్యాన్ని సాగించడం కొనసాగితే ప్రతిఘటన తప్పదు. ఒకజాతిపై మరో జాతి పెత్తనంవుంటే సహజం శాంతియుతంగా మనలేదు."

ఇండియా - పాకిస్తాన్‌ల మధ్య గల సంబంధాలు కొంతవరకు అభివృద్ధి చెందినందుకు కమిటీ తన హర్షాన్ని తెలిపింది. ఈ అభివృద్ధి ఉభయదేశాల

(మిగతా 4 వ పేజీలో)

లెబనాన్‌లో డల్లెస్

బీరూట్, మే 17

అమెరికా విదేశాంగ మంత్రి డల్లెస్ లెబనాన్ విదేశాంగ వ్యవహార సమితితో రెండు గంటలు మంతనాలు సల్పాడు.

తన రాక రెండు పక్షాల వారికీ లాభకరమని డల్లెస్ అన్నాడు.

"చరిత్రాత్మకమైన మీ దేశాన్ని గురించి మీ దేశ ప్రజల ఆశయాలను గురించి గాఢమైన పరిజ్ఞానాన్ని మా వెంటతీసుకొని పోతున్నాం" అని అతడన్నాడు.

తాను తన వెంట పరిష్కారాలేవీ కొనితీసుకొనలేదనీ, వారి సమస్యలను నిజంగా అర్థంచేసుకునేందుకే వచ్చాననీ డల్లెస్ అన్నాడు.

అరబ్ సేనాధిపతుల సమావేశం

కైరో, మే 17

జూన్ 25వ తేదీన, అరబ్ రాజ్యాల మధ్య సైనిక సహకారం సంరక్షణ పథకాల సమన్వయం గురించి చర్చించడానికి అరబ్ దేశాల సర్వసేనాపతులు సమావేశం కానున్నారు.

డాక్టర్ రాధాకృష్ణ అమెరికా పయనం

మే 21 వ తేదీన ఐసెన్‌హోవర్‌తో సమావేశం

న్యూఢిల్లీ, మే 17

ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఈవేళ సాయంత్రం అమెరికా పయనమై వెళ్ళారు. ఢిల్లీలో గాలి దుమారం ఫలితంగా డాక్టర్ రాధాకృష్ణన్ ప్రయాణం చేయవలసిన విమానం తొమ్మిది గంటలపాటు ఆలస్యంగా బయలుదేరింది.

ఉపరాష్ట్రపతి దారిలో లండన్‌లో ఒకరోజుండి వెడతారు. మే 20 వ తేదీకి వాషింగ్‌టన్‌కు చేరుకొంటారు. మే 21 వ తేదీన అధ్యక్షుడు ఐసెన్‌హోవర్‌ను ఆయన కలుసుకొంటారని తెలుస్తోంది.

డాక్టర్ రాధాకృష్ణన్ నాలుగువారాల పాటు అమెరికాలో పర్యటించి అక్కడి నాయకులనుకలుసుకొంటారు. కొరియా సమస్యపై ఇండియా వైఖరిని వారికి తెలియజేస్తారని తెలుస్తోంది.

అమెరికా పర్యటన అనంతరం ఉపరాష్ట్రపతి రాధాకృష్ణ యూరప్‌లో కూడా పర్యటన జరిపి వస్తారు.

బ్రిటన్‌కు ఈజిప్టు అసమ్మతి

కైరో, మే 17

సూయజ్ కాలువ ప్రాంతంలో జరిగిన ఘటనలపై ఈజిప్టు, బ్రిటన్‌కు తన ఆక్షేపణ తెలియజేసిందని నేడు అధికారపూర్వకంగా ప్రకటించబడింది. గత కొద్ది రోజులలోను మూడు అసమ్మతి పత్రాలను పంపామని ఈజిప్టు మంత్రి ఫౌద్‌గలాల్ తెలియజేశాడు.

లండన్, మే 17

ఉత్తరకొరియాలో అయిదు అమెరికన్ విమానాలను కూల్చివేశారని రేడియోకు నష్టం కల్గించారనీ, మాస్కో రేడియో ప్రకటించింది. కిమ్సెన్‌కు వైరుధ్యంగా జరిగిన యుద్ధం అంతచెప్పుకోదగిందికాదని కూడా మాస్కో రేడియో ఉత్తర కొరియావారి ప్రకటనను ఉదహరించింది.

అనంతపురంలో హైకోర్టు

శ్రీబాగ్ ఒడంబడిక ప్రకారం స్థాపించాలని స్థానిక మునిసిపల్ కౌన్సిల్ తీర్మానం

అనంతపురం, మే 16

ఆంధ్రరాష్ట్రి హైకోర్టును అనంతపురంలో నెలకొల్పడం ద్వారా శ్రీబాగ్ ఒడంబడికను అమలు జరపాలని కోరుతూ నిన్న సాయంత్రం అనంతపురం మునిసిపల్ కౌన్సిల్ ఒక తీర్మానంచేసింది.

సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ సుబ్బయ్య శెట్టిగారు పై తీర్మానాన్ని ప్రతిపాదించగా కాంగ్రెసు, కమ్యూనిస్టు, ప్రజాసోషలిస్టు - అన్ని పార్టీల సభ్యులు బలపరచారు.

తీర్మానాన్ని ప్రధాని నెహ్రూకు పంపించారు.

మునిసిపల్ కౌన్సిల్ మరొక తీర్మానం చేస్తూ మైసూర్ ప్రభుత్వం మిశ్రా విచారణలో జోక్యాన్ని కలిగించుకోడాన్ని నిరశించారు.

విజయవాడ - గుంటూర్ల మధ్య రాజధాని

అఖిలపక్ష సభలో తీర్మానం

అనంతపురం, మే 16

నిన్నటి గోజున అనంతపురంలో అన్ని పార్టీల యాజమాన్యాన ఒక పెద్ద బహిరంగసభ జరిగింది. మాజీమునిసిపల్ వైస్‌చైర్మన్ శ్రీ గొంది కొండప్ప అధ్యక్షతన సభ జరిగింది. సభలో శాసనసభ కమ్యూనిస్టు నాయకులైన శ్రీ నాగిరెడ్డి, ప్రజా - సోషలిస్టు నాయకులు శ్రీ పల్లూరి రామాచారి గార్లు ఉపన్యసించారు.

సభలో దీనుపతీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

రాజధానీ నగరం విజయవాడ, గుంటూరు-తెనాలి మధ్యన నిర్మించాలి. హైకోర్టును అనంతపురంలో పెట్టాలి.

ఐక్యాంధ్రంలో రాయలసీమ, సర్కారు జిల్లాల ప్రజలమధ్య సుహృద్భావాన్ని పెంపొందించేటందుకై ఈ తీర్మానాన్ని ప్రజాసంస్థలన్నీ బలపరచాలని సభివారు విజ్ఞప్తి చేశారు.

కలకత్తా, మే 17

అఖిల భారత టెలిగ్రాఫ్ కార్మిక యూనియన్ అధ్యక్షుడు దివాన్ చమన్‌లాల్‌ను నేడు యూనియన్ కార్యవర్గం బర్తరఫు చేసింది. ఈయన యూనియన్ వ్యతిరేక కార్యకలాపాలు సాగిస్తున్నాడని కార్యవర్గంవారు ఈ క్రమశిక్షణ చర్యను తీసుకున్నారు.

పార్లమెంటు వైసభ

(OO)

జాతులసభగా మార్చాలని శ్రీ సుందరయ్యగారి సూచన

న్యూఢిల్లీ, మే 16

పార్లమెంటు వైసభ - స్టేట్స్‌కౌన్సిల్ స్వరూపాన్ని పూర్తిగామార్చి ఉభయసభలమధ్య అప్పుడప్పుడున చెలరేగుతున్న ఘర్షణలకు స్వస్తి చెప్పాలని ఈ వేళ పార్లమెంటు కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ సుందరయ్యగారు ఇక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ సూచించారు.

ఈ సందర్భంలో సుందరయ్యగారు యిలా అన్నారు:

[సుందరయ్యగారు పత్రికాగోష్ఠిలో చెప్పి కొన్ని హంశాలను పి. టి. ఐ. వార్తాసంస్థ అందించినమేరకు నిన్నటి సంచికలో యిచ్చాం—సం॥]

పార్లమెంటు వైసభ నిజానికి మన దేశంలోని అన్నిజాతులకు ప్రాతినిధ్యం వహించే జాతుల సభగా ఉండాలి. ఇండియాలో వివిధ జాతులున్నాయి. పార్లమెంటులోని క్రిందిసభా జనాభా ప్రాతిపదికపై ప్రజలకు ప్రాతినిధ్యం వహించితే, వైసభ అన్ని జాతులకు సమాన ప్రాతిపదికపై ప్రాతినిధ్యం వహించాలి. అంతేకాదు ప్రభుత్వం తాను ప్రవేశపెట్టే కొన్ని బిల్లులను స్టేట్స్ కౌన్సిల్లో మొదటగా ప్రవేశపెట్టాలి. పబ్లిక్ అకౌంట్స్, ఎస్టిమేట్స్ కమిటీలలో స్టేట్స్ కౌన్సిల్ కూడా ప్రాతినిధ్యం యివ్వాలి. అప్పుడు ఉభయ సభలమధ్య వచ్చే ఘర్షణలకు స్వస్తి చెప్పడానికి వీలవుతుంది.

భారత రాజ్యాంగంలో వంటనే అనేక సవరణలను ప్రవేశపెట్ట వలసిన ఆవశ్యకతను గురించి శ్రీ సుందరయ్యగారు నొక్కి వక్కాణించుతూ మనుముందుగా భూమిసంస్కరణలకు అవకాశమిచ్చేలాగా రాజ్యాంగ సవరణలు జరగాలన్నారు. జమీందార్లు, భూస్వాములకు పరిహారం చెల్లించవలసిన పనిలేకుండా చేయాలన్నారు. అలాగే ఎలాంటి నష్టపరిహారం చెల్లించవలసిన పనిలేకుండా బ్రిటిష్ పెట్టుబడులను మన ప్రభుత్వాధీనపరచుకోవాలని కోరారు.

అమెరికన్లకు విపరీతనష్టం

లండన్, మే 17

మే 11 నుండి 15 తేదీ లోగా, కొరియాలో అమెరికా నష్టాలు 1700 మంది సైనికులు అని నవచైనా వార్తాసంస్థ తెలియజేసింది.

ఇందులో 650 మంది మే 13 వ మధ్యరాత్రిలోని తూర్పు పశ్చిమ పోరాటాలలో మరణించారు.

ఉత్తరాదివారి సూచనల పట్ల బర్మా సంతృప్తి

బర్మా ప్రభుత్వ ప్రతినిధి ప్రకటన

రంగూన్, మే 19

"ఇటీవల ఉత్తరాదివారు సూచించిన 8 సూచనలు, యుద్ధ విరమణ సమస్యా పరిష్కారానికి సుముఖంగా వున్నాయి" అంటూ బర్మా ప్రభుత్వ ప్రతినిధి ఒకరు అన్నారు.

"ఈ సూచనలు ప్రపంచ శాంతిని దృష్టిలో పెట్టుకొని త్వరితంగా ఒక పరిష్కారానికి వచ్చేటందుకై చర్చలకు ప్రాతిపదికగా ఉపయోగపడ గలవు" అని కూడా ఈయన అన్నారు.

గత డిసెంబరులో ఐ. రా. సమితిలో ఇండియా ప్రవేశపెట్టిన తీర్మానంలో ఉత్తరాదివారి సూచనలలోని ముఖ్యాంశాలు ఇమిడి ఉన్నాయని కూడా ఈయన అన్నాడు.

హారిసన్ ప్రతిసూచనల అంతరార్థం

లండన్, మే 17

జనరల్ విలియం హారిసన్ పాన్‌ముంజాన్ వద్ద ఇటీవల చేసిన సూచనలు "సైనికులు బలవంతంగా అట్టిపెట్టి కొనేందుకు సాధనం" అమెరికాకు కల్గించుతున్నాయని, నవచైనా వార్తాసంస్థ నేడు తెలియజేసింది.

చైనా వార్తా సంస్థ ఇంకా ఇలావ్రాసింది.

"తమ స్వస్థలాలకు వెళ్ళ నిరాకరించే సైనికులకు ఉత్తర కొరియావారు, చైనావారు, విషయాలను విశదపరచినా, వాటిని విచ్ఛిన్నం చేయడానికి అమెరికన్లు ప్రయత్నం చేయవచ్చు. తమ ప్రత్యేక ఏజంట్లను వారు యుద్ధఖైదీల శిబిరాలలో నెలకొల్పి వారిద్వారా ఉత్తరకొరియా, చైనావారి ప్రయత్నాలను విచ్ఛిన్నం చేయవచ్చు.

"ఉత్తరాదివారి సూచనలకు ప్రత్యామ్నాయంగా జనరల్ హారిసన్ చేసిన సూచనలను జనరల్ నామ్ఇల్ పూర్తిగా బట్టబయలు చేశాడు" అనికూడా నవచైనా వార్తాసంస్థ వ్యాఖ్యానించింది.

" భావప్రకటనా స్వాతంత్ర్యం మన జన్మహక్కు. దానికి రాజ్యాంగం సంపూర్ణంగా అభయమిచ్చే వరకు విశ్రమించము "

విశాలాంధ్ర

19-5-53 మంగళవారం

భాషా రాష్ట్రాలు : కాంగ్రెస్ నాయకత్వం

న్యూఢిల్లీలో సమావేశమయిన కాంగ్రెసు వర్కింగ్ కమిటీ భాషారాష్ట్రాలనుగురించి హైద్రాబాద్ మహాసభ చేసిన తీర్మానాన్ని పునరుద్ఘాటించింది. "భారతదేశ ఐక్యతను, జాతీయ భద్రత, రక్షణలను, పరిపాలనా సౌకర్యాలను, ఆర్థిక పరిస్థితులను దృష్టిలో వుంచుకోవాలని" వుంటుందని చెప్పుకుంది.

భాషాప్రయుక్త రాష్ట్రాల నిర్మాణం సమస్య వచ్చినపుడల్లా 'దేశైక్యత, జాతీయ భద్రత'ల ప్రశక్తి తేవడం కాంగ్రెసు అగ్ర నాయకులకు అలవాటైపోయింది. భాషారాష్ట్రాలను కోరేవారందరూ భారతదేశంలో అంతర్భాగంగానే వాటిని నిర్మించాలంటున్నారేగాని పాకిస్తాన్‌వలే విడిపోవాలనడం లేదు. అందుచేత "భారతదేశ ఐక్యతకు, జాతీయ భద్రతకు" భాషారాష్ట్రాలవలన ఎలాంటి ప్రమాదము లేదు. పైగా వివిధ జాతుల ప్రజల మధ్య సుహృద్భావం; పరస్పర విశ్వాసంకలుగుతుంది. తద్వారా భారత ప్రజలందరి మధ్య ఐకమత్యం పెంపొంది, దేశభద్రత మరింత దృఢతరమవుతుంది.

బ్రిటిషు సామ్రాజ్యవాదుల వలె పరిపాలనా సౌకర్యం దృష్టితోనే ప్రస్తుత రాష్ట్ర నిర్మాణం జరిగిందని కాంగ్రెసు నాయకులు వాదించడం సబబుకాదు. కేవలము వివిధప్రజలమధ్య తంపులు పెట్టి, నిరంకుశంగా ప్రజలను అణచివేసే దృష్టితో బ్రిటిషు వాళ్ళు కలగాపులగపు రాష్ట్రాలను ఏర్పరచారు. దానినే పరిపాలనా సౌకర్యమంటారా?

పరిపాలనా విధానంలో ప్రజాసామాన్యం భాగస్వాములు కావాలంటే భాషారాష్ట్రాలను నిర్మించి, ప్రజల భాషలోనే పరిపాలన సాగించటం అవసరం. అదే నిజమైన పరిపాలనా సౌకర్యమనిపించుకుంటుంది. ప్రజలంతా పరిపాలనలో పాల్గొనే అవకాశాలున్నప్పుడే తమ కష్టాలను తొలగించుకోడానికి, తమ జాతీయాభివృద్ధికి కృషి చేయగలుగుతారు. అపుడే నిజమైన ప్రజాపరిపాలన సాధ్యమవుతుంది.

అందుచేతనే భాషారాష్ట్రాల నిర్మాణాన్ని అత్యంత ముఖ్యమైన సమస్యగా ప్రజాస్వామ్య వాదులంతా ఎంచుతున్నారు. ప్రజల న్యాయబద్ధమైన కోర్కెను, జాతీయ వాంఛను తృప్తిపరిచినపుడు, ఎడతెగకుండా వాయిదా వేస్తున్నపుడు ప్రజలలో తీవ్ర అసంతృప్తి రావడం సహజం. నిరశనదీక్షలు, అసమ్మతి ప్రదర్శనలు వగయిరా యీ అసంతృప్తికి ప్రతిబింబాలే! ఈ సత్యాన్ని గుర్తించకుండా నిరశన దీక్షలను ఖండించడంలో అర్థం లేదు.

కాంగ్రెసు నిర్మాణ పద్ధతికి తీర్మానంలో మార్పు తీసుకురావాలి. ప్రజా వాంఛలను గుర్తించి, గౌరవించడమే ప్రజాతంత్ర పార్టీలు గానీ ప్రభుత్వం కర్తవ్యం గదా!

పశ్చిమ బెంగాలు శాంతి మహాసభ

శ్రీ కిష్లూ ప్రసంగం

కలకత్తా, మే 17

"ఆసియా వాసులతో ఆసియావాసులే పోరాడాలి" అని అమెరికా లేవదీసిన నినాదం ఆసియావాసు లెవ్వరీ తప్పుకూడదు పట్టించవలసిన అని భారతి శాంతి సంఘ అధ్యక్షుడు డాక్టర్ సైఫుద్దీన్ కిష్లూ నేడిక్కడ ఒక బహిరంగ సభలో ఉద్ఘాటించారు.

మూడు రోజులుగా సాగుతూన్న పశ్చిమ బెంగాల్ శాంతి మహాసభ నేటితో ముగిసింది. సాయంత్రం పీటే మైదానంలో జరిగిన బహిరంగసభకు 30 వేలమంది ప్రజలువచ్చారు. ఈ సభలో ప్రసంగిస్తూ శ్రీ కిష్లూ యిలా అన్నారు:

యుద్ధోన్మాదులు మరో యుద్ధాన్నే ప్రారంభిస్తే అప్పుడు ఒక్క మనిషి ప్రాణంకాని, ఒక్కద మ్మిడీ కాని యుద్ధంకోసం వ్యయం కాకుండా మనం చూడాలి.

అగ్రరాజ్యాలు అయిదూ కలుసుకొని శాంతిసంధి చేసుకుంటే ప్రపంచ శాంతి సుస్థిరం కాగలదనే హామీ మానవజాతికి లభిస్తుంది.

కొరియా యుద్ధానికి పూర్తి బాధ్యత అమెరికాదే నేవుంది. బ్రహ్మాండమైన శక్తిగల అమెరికా మూడేళ్ళ మంచీ యుద్ధం చేస్తూన్నా ప్రపంచంలో ఒక చిన్న జాతిగా వున్న కొరియావారిని జయించలేక పోయిందంటే దానికారణం కొరియావారి స్వాతంత్ర్య ప్రియత్వం తప్ప అన్యం కాదు.

మరొక యుద్ధమే సంభవిస్తే నేడు మనం అమూల్యంగా భావిస్తున్న ప్రతిదీ నాశనమైపోతుంది. పైన, రస్యాతదితర భూతల ప్రజాస్వామ్య దేశాలు పన్యాటించి వచ్చిన భారతీయులు అక్కడి ప్రజలు బ్రహ్మాండమైన నిర్మాణ కార్యక్రమాలలో నిమగ్నులైవున్నట్లు చెప్పుకున్నారు.

భారతదైనా రష్యాల మైత్రి ఒక్క ఆసియా వాసులకేకాక యావత్ యూరపు ప్రజలకూ శాంతిని ప్రసాదిస్తుంది అని కిష్లూ అన్నారు.

తర్వాత శ్రీ కిష్లూ శాంతి ఉద్యమం నానాటికీ ఏ విధంగా విస్తృతమౌతున్నదో వివరించారు.

మహాసభలో అనేక తీర్మానాలు చేయబడ్డాయి. భారత దేశంలో ఒక్క అంగుళం భూమికూడా యుద్ధోన్మాదులకు ఉపయోగపడరాదని, భారత పాకిస్తాన్ సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని, విదేశీ స్థావరాలు వెంటనే భారత దేశంలో సంలీనం కావాలని చేసిన తీర్మానాలు అందులో పేర్కొన దగినవి.

పశ్చిమ బెంగాలు శాంతిమహాసభకు ప్రముఖ విజ్ఞానవేత్త శ్రీ మేఘనాథ సాహా అధ్యక్షుడుగానూ, వివేకానంద ముఖర్జీ ఉపాధ్యక్షుడుగను ఎన్నికైనారు.

జూన్ 3 వ వారంలో ఆంధ్ర సాంస్కృతిక మహాసభలు

విజయవాడలో జరుగునని కన్వీనర్ ప్రకటన

విజయవాడ మే 18

ఆంధ్ర సాంస్కృతిక మహాసభల ఆహ్వానసంఘ కన్వీనర్ శ్రీకృత్తివెంటి కుటుంబరావుగారిలా ప్రకటిస్తున్నారు.

17-5-53 ఆదివారం సాయంత్రం: 5 గంటలకు వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో శ్రీ భీమశంకరంగారి అధ్యక్షతన గ్రంథాలయ వార్షికోత్సవాల అనుబంధంగా జరిగే ఆంధ్ర సాంస్కృతిక మహాసభలకు ఆహ్వాన సంఘాన్ని ఎన్నుకొనేందుకు పట్టణ ప్రముఖులు, రచయితలు, కళాకారులతో కూడిన సభ జరిగింది. ఈసభలో ఆహ్వాన సంఘాన్ని ఎన్నుకొని ఆంధ్ర సాంస్కృతిక మహాసభలు జూన్ మూడో వారంలో జరుపుటకు, మహాసభ ప్రారంభకులుగా శ్రీ నాగయ్యగారిని, పోటీలలో నెగ్గినవారికి బహుమతులు బహూకరణకు శ్రీమతి జి. వరలక్ష్మిగారిని యింకా రచయితలను కళాకారులను ఆహ్వానించవలసిందిగానూ, ఈఉత్సవాలతోపాటు వ్యాసరచనా పోటీలు వాగ్వివాద పోటీలనే గాకుండా లలిత కళలు చరిత్ర, సంగీతం విద్యా విజ్ఞానం వీటిపై ప్రముఖుల ఉపన్యాసాలుకూడా నిర్వహించ వలసిందిగా ఆహ్వాన సంఘానికి ఉపదేశించారు. ఆ హ్వాన సంఘంలో చిరకాలంగా నాటక కళకే తమ జీవితాలను అంకితంజేసిన శ్రీ కొప్పరపు సుబ్బారావుగారు అధ్యక్షులు రచయితలైన అవసరాల, రామదాసు, రెంటాలయింకా పట్టణ మేధావులు స్థానిక నాటక సంఘాలు. నిర్వాహకులు, నటులతో కూడిన ఆహ్వాన సంఘాన్ని ఎన్నుకున్నారు. నాటికా నాటకములలో పోటీ చేయుటకు నిశ్చయించుకున్న ఆయా సమాజాలు, జూన్ 1వ తేదీలోగా తమతమదరఖాస్తులను కన్వీనర్; ఆంధ్ర సాంస్కృతిక మహాసభ ఆహ్వాన సంఘం; వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయం; గాంధీనగర్; విజయవాడ పేర పంపవలెనని ప్రార్థన."

చేనేత పరిశ్రమలో సహకార ఉద్యమం

అభివృద్ధిచేయడానికి చేనేత బోర్డువారి పథకం

బొంబాయి, మే 16

ఇండియా ప్రభుత్వంచే నియమించబడిన అఖిలభారత చేనేత అభివృద్ధి బోర్డు నేడిక్కడ సమావేశమైంది.

చేనేత పరిశ్రమలో సహకార ఉద్యమాన్ని ప్రోత్సహించే తలంపుతో త్వరలోనే ఒక నిధిని ప్రారంభించడానికి నిర్ణయించినట్లు తెలుస్తోంది.

ఈ స్కీము వివరాలూ, యిందుకోసం ఎంత నిధిని కేటాయించాలనే విషయాన్ని యింకా నిర్ణయించవలసి ఉంది.

ఇండియాలో తయారు చేయబడిన చేనేత బట్టలకు వివిధ దేశాల్లో ప్రచారముచేసి, అమ్మకానికి ఏర్పాట్లు చేసేందుకు వాణిజ్య ప్రతినిధులను నియమించాలనే బోర్డు సిఫార్సులను ప్రభుత్వం అంగీకరించినట్లు బోర్డువారికి తెలియ జేయబడినట్లు తెలుస్తోంది.

ప్రతిఒక్క రాష్ట్రంలోనూ చేనేత అభివృద్ధి స్కీముల విషయమై ప్రభుత్వానికి సలహా యిచ్చేందుకు చేనేత అభివృద్ధికి సహాయ డైరెక్టర్లను ప్రతి ఒక్క రాష్ట్రంలోనూ నియమించాలనే బోర్డువారి మరొక సిఫార్సును కూడా ప్రభుత్వం ఆమోదించినట్లు తెలుస్తున్నది.

20 మంది లైసు యువకులకు శాస్త్రీయ వ్యవసాయంలో పాడిని పెంపొందించే కార్యక్రమాలలో శిక్షణ ఇవ్వడానికి మద్రాసు రాష్ట్రప్రభుత్వం నిశ్చయించినట్టు తెలుస్తున్నది.

ఆర్డినెన్సు ఉద్యోగుల సమస్య

పరిష్కారానికి చతుస్సూత్ర ప్రణాళిక

జబ్బల్‌పూర్, మే 17

ఉత్తర, మధ్యప్రదేశాల ఆర్డినెన్సు డిపో ఉద్యోగి సంఘ అధ్యక్షుడు శ్రీ ఎస్. యం. జెవర్జీ ఆర్డినెన్సు ఉద్యోగుల సమస్యా పరిష్కారానికి నేడు చతుస్సూత్ర ప్రణాళిక నొకదాన్ని సూచించారు.

కొలువుల ఉద్వాసన సమస్యపై రక్షణశాఖలో జరగనున్న పెద్దసమ్మెను నిరోధించాలంటే యీ చతుస్సూత్ర ప్రణాళికను ప్రభుత్వం పరిశీలించాల్సి వుంటుందని ఆయన నేడు ఒక పత్రికా గోష్ఠిలో వెల్లడించారు.

ఒకమూల ప్రభుత్వం కొలువులనుంచి ఉద్వాసన చెప్తూనే మరొకమూల మిగిలిన ఉద్యోగులకు ఓవర్ టైము జీతాలిస్తోందని ఆయన వివరించారు. ఆయన సూచించిన నాలుగు సూత్రాలు యివి :

1. ఉద్యోగులు ఎంతెంత పనిచేస్తున్నారో వాస్తవంగా అంచనాకట్టే నిమిత్తం పనిభారాన్ని అంచనాకట్టే సంఘాన్ని నియమించాలి. ఇందులో కార్మికప్రతినిధికికూడా స్థానంవుండాలి.

2. ఈ కమిటీవారి నిర్ణయాలువచ్చేలోగా ఉద్వాసన చెప్పిన పనివారిని తిరిగి కొలువులోకి తీసుకోవాలి.

3. ఆర్డినెన్సు ఫ్యాక్టరీల అదనపు ఉత్పత్తిశక్తినంతా బ్రిటనులోమాదిరిగా పౌరజనోపయోగకర వస్తూత్పత్తికి వినియోగించాలి.

4. రక్షణశాఖ, కార్మిక శాఖ, ఉద్యోగుల సంఘం ప్రతినిధులతో త్రైపాక్షిక సమావేశం ఏర్పరచి ఈసమస్యకు శాశ్వత పరిష్కార మార్గాలను అన్వేషించాలి.

బలిజేపల్లి

గుంటూరుజిల్లా బలిజేపల్లి అగ్రహారగ్రామ పంచాయితీ ఎన్నికలు మే 14న జరిగాయి. శ్రీగోగినేని గణ్ణయ్య అధ్యక్షులుగా ఎన్నిక అయ్యారు.

దేశఐక్యతకు ప్రమాదంరాకుండా భాషారాష్ట్రాల ఆందోళన

జరపాలని శ్రీ అశోక మెహతా హితవు

మంగుళూరు, మే 17

భాషారాష్ట్రాల నిర్మాణం కోసం ఆందోళన సాగించు తున్నవారు దేశ ఐక్యతకు ప్రమాదం రాకుండా వుండే పద్ధతిలో ఆందోళన జరపాలని ప్రజా సోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ అశోక్ మెహతా నేడిక్కడ సూచించారు.

ఇక్కడ ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ శ్రీ మెహతా భాషారాష్ట్రాల డిమాండులో కొన్ని పరిమితులు వున్నవన్నారు. భాషాప్రాతిపదికపై రాష్ట్రాల విభజన అవసరమని, అయితే అంతమాత్రంచేత పురోగమనం సాధ్యంకాదని అన్నారు. దేశాని కంతటికీ ఉమ్మడిభాష ఉండాలని కూడా శ్రీ మెహతా అభిప్రాయం ప్రకటించారు.

దేశంలో నిరుద్యోగ విషయం ప్రస్తావిస్తూ, చిన్న దుకాణాలు, వ్యాపార సంస్థలు అభివృద్ధిచెందే అవకాశాలు కల్పించబడనందున అవి మూసివేయబడుతున్నవని, నిరుద్యోగం పెరుగుదలకు ఇది కొంతవరకు కారణమని శ్రీ మెహతా తెలియ జేశారు. పంచవర్ష ప్రణాళిక 80 లక్షలమంది ప్రజలకు ఉద్యోగాలు కల్పించుకుందని పేర్కొనబడిందని, అయితే స్లాను అమలు ప్రారంభమై రెండేళ్ళయినా, నిరుద్యోగం పెరిగిపోతూనే వుందని అన్నారు.

"ఉత్పత్తి అధికం చేయాలని ప్లానింగ్ కమిషన్ విజ్ఞప్తి చేసింది. బట్టల పరిశ్రమలో ఉత్పత్తి పెరిగిరాని కూడా. ఉత్పత్తి పెరిగినా నిరుద్యోగం తగ్గకపోతే, అధికోత్పత్తి చేయడానికి ఉత్సాహం ఎవరి కుంటుంది. ?" అని శ్రీ మెహతా ప్రశ్నించారు. పంచవర్ష ప్రణాళికపై ఇంతవరకు ఖర్చు పెట్టిన ధనంయాస్తే మొత్తం ప్రణాళికకు నిర్దేశించిన మొత్తం చాలదు అని కూడా ఆయన పేర్కొన్నారు.

వచ్చే రెండు సంవత్సరాలలో స్లానును అమలు పరచడానికి అదనంగా ప్రజలనుండి నూటికి 50 వంతుల ఆదాయం వసూలు చేసే ప్రమాదం వుందని అన్నారు.

ప్రస్తుతం కొన్ని వర్గాలచేతిలో వున్న కొన్ని పరిశ్రమలను, వర్తకాన్ని జాతీయంచేస్తే, అదనపు ఆదాయం సంపాదించ వచ్చునని మెహతా సూచించారు.

ఆహార సమస్యను ప్రస్తావిస్తూ భూమిపై పనిచేసే రైతుల కౌలుదారీ హక్కులకు భద్రత వుంటేతప్ప ఆ సమస్య పరిష్కారం కాదన్నారు.

1953 మే 19 మంగళవారం
విజయ సంవత్సర
నిజ వైశాఖ శుద్ధ
షష్ఠి. ఉ. 9-32
పుష్యమి ఉ. 9-29

తాడుట్ల

పల్నాడు తాలూకా తాడుట్లగ్రామ పంచాయితీ ఎన్నికలు మే 13న జరిగాయి. కమ్యూనిస్టుపార్టీచే బలపరచబడిన శ్రీ కారుకోళ్ళ నాయుడు అధ్యక్షులుగాను, శ్రీ గంజనబోయిన కోటయ్య, శ్రీ బండి సుబ్బారెడ్డి, శ్రీ పరిడిపల్లి జ్ఞానరత్నం, శ్రీ గాయం పెద్దపేరిరెడ్డి, మీసాల చిన యల్లమందగాట్లు సభ్యులుగాను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

అగ్రరాజ్య సమావేశానికి టిటో వ్యతిరేకత

చర్చిల్ ఉపన్యాసంపై టిటో వ్యాఖ్య

బ్రాడ్‌క్రోషియా, మే 17

అగ్రరాజ్యాలు అంతరంగిక చర్చలు కొనసాగించాలని చర్చిల్ చేసిన సూచనతో తానేకీభవించుటలేదని యుగోస్లావియా అధ్యక్షుడు టిటో అన్నాడు.

"అగ్రరాజ్యాలు రహస్యంగా సాగించే సంభాషణలను మేం అనుమానంతో చూస్తాం. మాకు కల్గిన చెడ్డ అనుభవంవల్ల ఇలాఅనుమానిస్తున్నాం".

అరవ గెరిల్లాదళం స్థాపించిన దశకు వార్షిక సందర్భంలో పెద్ద ప్రదర్శనం ముందు మాటాడుతూ టిటో ఇంకా ఇలా అన్నాడు.

"అయినప్పటికీ, ఇటీవల సంవత్సరాలం లలో బ్రిటిష్ ప్రధాని ఉపన్యాసాలు చాలా ముఖ్యమైనవి.

"అగ్రరాజ్యాలమధ్య సంభాషణలు భోగట్టాను సంపాదించుకోనేంతవరకే పరిమితమైతే అది వేరే విషయం. కాని, చిన్న రాజ్యాలను వదలి అగ్రరాజ్యాలు రహస్యంగా ఒడంబడిక చేసుకొంటే యుగోస్లావియా దానికి వ్యతిరేకం.

సరిహద్దు రాష్ట్రంలో రాజకీయ ఖైదీల విడుదల

లాహోరు, మే 17

పాకిస్తాన్ సరిహద్దురాష్ట్ర ప్రభుత్వకుట్రేదు 24 గురు రాజకీయ డిటెన్యూలను విడుదల చేసింది. ఇందులో రెడ్ షర్ట్ దళ సభ్యులు కూడా కొందరున్నారు. ఈ రెడ్ షర్ట్ దళం ఖాన్ అబ్దుల్ గఫూర్ ఖాన్ అనుయాయులు అన్న విషయం పాఠకులకు విదితమే.

ప్రభుత్వంఇకపైనుంచి క్రమక్రమంగా రాజకీయ నిర్బంధితులందరిని విడిచిపెట్టదలచుకున్నట్లు తెలుస్తోంది.

ఆజాద్ పాకిస్తాన్ ఉద్యమ నాయకుడైన ఉమర్ ఫారూఖ్ కూడా నిన్న రాత్రి పెషావర్ జైలునుండి విడుదల అయ్యాడు. ఇతడు రెండు సెలవుంచీ నిర్బంధంలో వుంటున్నాడు.

జూన్ 15, ఆగస్టు 2 ల మధ్య మద్రాసులో చేనేత కుటీర పరిశ్రమల ప్రదర్శనం జరుగుతుంది. అమెరికా, బ్రిటన్ మున్నగుదేశాలు' భారతప్రభుత్వము; రాష్ట్రప్రభుత్వాలు ఈ ప్రదర్శనంలో పాల్గొంటాయి.

నూతన ప్రాథమిక విద్యాప్రణాళిక ఆచరణసాధ్యంకానేరదు

దీనిని ప్రవేశ పెట్టడంవల్ల గ్రామసీమలలో ఉపాధ్యాయుని ప్రతిపత్తి పెరగదని వివరణ

ఏప్రిల్ నెల మూడవవారంలో మద్రాసు విద్యాశాఖా డైరెక్టరు 1953-54 వ సంవత్సరానికి నూతన ప్రాథమిక విద్యా ప్రణాళికను ప్రకటించారు. అడ్వయిజరీబోర్డు, విద్యావేత్తలు, విద్యాసంస్థలు, ప్రజా ప్రతినిధుల సలహా సంప్రతింపులు లేకుండా ఈ ప్రణాళిక తయారు చేయబడింది. ఈ ప్రణాళిక ఆచరణ సాధ్యం కాదని, దీనిని ఉపసంహరించుకోవాలని ఈ వ్యాస రచయిత విజ్ఞప్తి చేస్తున్నారు.

మద్రాసు ప్రభుత్వమువారు ప్రవేశపెట్టిన నూతన విద్యావిధానము (ప్రాథమిక) నిరాశాజనకంగాను, లోపభూయిష్టంగాను వుంది. దాని ప్రకారము రోజుకు 3 గంటలు మాత్రమే బడి గంటలుగావుంటువి. అవసరమైతే వారానికి 6 రోజులు బడి పెడతారు. ప్రతిపాఠశాలను రెండు జట్టుగా విడగొట్టుతారు. ఒక్కొక్క జట్టుకు ఉదయాన ఒకరికి, మధ్యాహ్నం ఒకరికి పాఠాలు చెప్పాలని యుంటుంది. పిల్లలకు ఒకపూట ఖాళీయుంటుంది. ఆ ఖాళీలో ఆయాపిల్లలు మామూలుగా వారి వారి కుటుంబాలవృత్తులు చేసుకుంటూవుంటారు. వృత్తిలేని కుటుంబాల పిల్లలు గ్రామంలోని ఏదో ఒక వృత్తిదారుక్రింద అప్రెంటిసుగా పని చేస్తారు. వీరిపని అజామాయిషీ చేయటానికి ఉపాధ్యాయుడుండడు. ఆ వృత్తిదారే విద్యార్థిపనిలో యున్నట్టు హాజరు పట్టీవేస్తాడు. విద్యార్థి పని చేయకపోయినను వృత్తిదారు వద్దకు వస్తూపోతూయుండే కొంతకాలాని కైనా విద్యార్థి అవృత్తిని నేర్చుకోవచ్చు. గ్రామంలో ఏ వృత్తిదారులు లేనపుడు ఇతర గ్రామంనుండి వచ్చి నివసించటానికి ప్రోత్సహించాలి. అత్తి పన్ను విధించబడ్డని ప్రభుత్వం [illegible] ఆ పన్ను ద్వారా కొన్ని హాస్టళ్ళను నిర్మాణ చేయడానికి, లైబ్రేరీలు యిచ్చడానికి స్థానిక సంస్థలకు అప్పు ఇచ్చు రాబట్టి గలిగితే కొయ్యాలి అని ప్రభుత్వం రాయడ కేసింది. (వి. వి.)

క్షిక సంఘమువారు తయారుచేసిన జాతీయ విద్యా ప్రణాళికను అమలు పరచాలని, ఉపాధ్యాయ సంఘాలు, ప్రజలు ఎంతో కాలంనుండి ఆందోళన చేస్తూ వచ్చారు. కాని యిప్పుడు ప్రభుత్వము ప్రవేశపెట్టిన ప్రణాళిక విద్యాభివృద్ధికి తోడుపడకపోవుటయే గాక, తన బాధ్యతనుండి తప్పించుకోవటానికే యిలాంటి విధానాన్ని ప్రవేశపెట్టిందాయని అనిపిస్తుంది.

ఉపాధ్యాయునికి పనిగంటల హెచ్చింపు

ఇప్పుడు పాఠశాలలు రోజుకు 5 గంటలు చొప్పున శనివారం ఒకపూటతో కలిపి వారానికి 27½ గంటలు పనిచేస్తూ ఉన్నాయి. ఈ ప్రణాళిక ప్రకారము ఆరుదినములు పనిచేయాలని యుంటుంది. గనుక 36 గంటలు బడిపెట్టాలిసివుంటుంది. విద్యార్థులలో ప్రతిజట్టువారికి ఒకపూటఖాళీయున్నా ఉపాధ్యాయుడు చేయవలసిన పనితగ్గకపోవుటయే గాక, 8½ గంటలు హెచ్చింది. దీనికి ప్రతిఫలంగా ఉపాధ్యాయుల జీతాలుపెంచే ప్రసక్తి ప్రభుత్వమునకున్నట్లు తోచదు. పైపెచ్చు ఈ ప్రణాళికను అమలుపరచితే ఉపాధ్యాయుల ప్రతిపత్తి పెరుగుతుందని ప్రభుత్వం చెపుతూ ఉన్నప్పటికీ మాటలతో ఉపాధ్యాయులను తృప్తిపరచాలని చూస్తుంది.

ప్రాథమిక పాఠశాలలో చదువు నేర్చుకునే పిల్లలు 6 నుండి 14 సం॥ లోపు వారైయుంటారు. 1 నుండి 3 తరగతులలో 6 నుండి 8 సం॥ పిల్లలు యుంటారు. ఇలాంటి లేతవయస్సులోయున్న పిల్లలు వృత్తి విద్యలను ఎలా నేర్చుకోగలరు. అంతేగాక గ్రామంలోని ప్రజలు తమ పిల్లలకు ప్రాథమిక విద్య పూర్తిచేయించి ఉన్నత విద్యను చదివించాలని కోరుతున్నారు. ఆలాంటప్పుడు వారి పిల్లలకు నివసమవకపోతే 3 గంటలు [illegible] యిళ్ళకు పంపుకూయించ్చుకోవాలి. ప్రయాణపు టీచర్లను పెట్టుకొని అయినా చదివించుకుంటారు. గనుక యీ ప్రణాళిక తిరుగు మరపట్టవలసిన పనికాగా, ప్రజాభిప్రాయమునుబట్టి కూడా

శ్రీ రామరాజు నరసింహారావు

చితే ఉపాధ్యాయుల ప్రతిపత్తి పెరుగుతుందని ప్రభుత్వం చెపుతూ ఉన్నప్పటికీ మాటలతో ఉపాధ్యాయులను తృప్తిపరచాలని చూస్తుంది.

ప్రాథమిక పాఠశాలలో చదువు నేర్చుకునే పిల్లలు 6 నుండి 14 సం॥ లోపు వారైయుంటారు. 1 నుండి 3 తరగతులలో 6 నుండి 8 సం॥ పిల్లలు యుంటారు. ఇలాంటి లేతవయస్సులోయున్న పిల్లలు వృత్తి విద్యలను ఎలా నేర్చుకోగలరు. అంతేగాక గ్రామంలోని ప్రజలు తమ పిల్లలకు ప్రాథమిక విద్య పూర్తిచేయించి ఉన్నత విద్యను చదివించాలని కోరుతున్నారు. ఆలాంటప్పుడు వారి పిల్లలకు నివసమవకపోతే 3 గంటలు [illegible] యిళ్ళకు పంపుకూయించ్చుకోవాలి. ప్రయాణపు టీచర్లను పెట్టుకొని అయినా చదివించుకుంటారు. గనుక యీ ప్రణాళిక తిరుగు మరపట్టవలసిన పనికాగా, ప్రజాభిప్రాయమునుబట్టికూడా

వృత్తిదారునికి జీతభత్యాల మాట ఏదీ?

ప్రతిదినము వుండే ఒకపూట ఖాళీలో విద్యార్థులు చేయవలసిన పని అస్పష్టముగా యుంది. 4, 5 తరగతుల పిల్లలలో కొంతమంది కొంతగా తలిదండ్రులకు సహాయపడినా 1 నుండి 3 తరగతుల పిల్లలు 8 సం॥ లోపువారైయుంటారు గనుక యింట్లవద్ద వారు చేసేపని ఏమియు యుండదు. ఏ వృత్తికి సంబంధించని పిల్లలు గ్రామములోని ఏదో ఒక వృత్తి గలవారి వద్ద అప్రెంటిసుగా పని నేర్చుకోవలసి యుంది. ఉపాధ్యాయుని అజమాయిషీ లేకుండా పిల్లలు పనినేర్చుకోవటం దుర్లభం. వృత్తిదారుడు జీతబత్తెములు లేకుండా పని నేర్పుటం అసంభం.

విద్యార్థులు కొంత కాలము రైతుల వద్దకు, కొంతకాలము యితర వృత్తిదారుల వద్దకు పంపించాలని ప్రభుత్వం చెపుతుంది. అందుచేత విద్యార్థి సంపూర్తిగా దానిని పట్టుకో లేక పోతాడు. అప్పుడు అటు పనువుకు, ఇటు పనికి చెడి విద్యార్థి రెండికి చెడిన రేవడియవుతాడు. గ్రామంలో ఏ వృత్తిదారుడు లేనపుడు యితర గ్రామాలనుండి వచ్చి నివసించేటట్లు ప్రోత్సహించాలట. ఎవరు ప్రోత్సహించేది? ఉపాధ్యాయుడా? లేక ప్రభుత్వమా? ఉపాధ్యాయుని తీయనికబుర్లకు జీతబత్తెములు లేకుండా వచ్చి పని నేర్పిపోయే వృత్తిదారు దొరకరు.

అప్రెంటిసు పోయి బలభాగ్యం

విద్యార్థులు వృత్తిదారుల వద్దకు వెళ్ళి పని నేర్చుకుంటున్నట్లు హాజరు పట్టీ చేయించుకోవాలట. ఉపాధ్యాయులు లేకుండా విద్యార్థులు పనినేర్చుకోనే సంగతి ప్రభుత్వానికి తెలుసు. అందుచేతనే విద్యార్థి పనిచేయకపోయినను వస్తూ పోతూ యుంటేచాలునని తృప్తి పడుతుంది. ఈ హాజరు పట్టీని దూపి, విద్యార్థులు శ్రద్ధగా వెళుతున్నారని లోకం కళ్ళు కప్పాలని చూడటం మంచిదికాదు. ఆచరణలో ఈ అప్రెంటిసు కోర్సు ఒకపార్టు అందరికి తయారవుతుంది.

జేనికు విద్యద్వారా పనులు నేర్పాలనే ప్రభుత్వం మొదట చూచింది కాని విఫలమయింది. పనులు ద్వారా విద్య నేర్పే బేసిక్ విద్యా విధానమే ఆచరణలో అనుకున్నంత ఫలితము ఈయజాలనపుడు విద్యకు సంబంధములేని నేటి ఊహాతీతమగు విధానము ఎలా ఫలించగలదు? ఈ ప్రణాళికను ప్రవేశపెట్టేముందు ఉపాధ్యాయ సంఘాలను గాని; ప్రజాప్రతినిధులనుగాని కన్సల్టు చేయాలని ప్రభుత్వానికి తోచకపోవటం దురదృష్టకరం. కాని మద్రాసు రాష్ట్ర విద్యా సంఘమువారు 9-5-53 న సమావేశమై ఈ ప్రణాళికను అమలు జరపకుండా చూడాలని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ తీర్మానించారు. కాని ప్రభుత్వము మాత్రం తన పట్టును విడువకుండాయుంటే. స్థానిక ఇన్స్పెక్టర్లు హెడ్ మాష్టర్ల సమావేశములు జరపి, ప్రణాళికను అమలు జరుపుటకు ఒత్తిడి తెస్తున్నారు. తాళపులమీద తాళపులు బట్టాడా అవుతున్నాయి.

ఇవి కేవలము ఉపాధ్యాయులకు సంబంధించిన సమస్యలేగాదు. విద్యార్థుల తలిదండ్రులకు ప్రజలు యిలాంటి మచి చెడ్డలు గుర్తించాలి. ఉపాధ్యాయులు, ప్రజాసహకారంతో ఈ ప్రణాళికఅమలు జరుగకుండా ఉపసంహరింపజేయాలని ఆందోళన చేయుట అవసరమని విజ్ఞప్తి.

పంట నష్టపరచినందుకై ప్రజలకు పరిహారం

ధర్మసాగరం రైతుల ఐక్యాందోళన

పోలీసు క్యాంపుల నెత్తివేయాలని డిమాండు

వరంగల్, మే 15

ధర్మసాగరం చెరువును విస్తృతపరచి వరంగల్, హనుమకొండలకు కుళాయి నీటిని పూర్తిగా సప్లయి చేయడమేగాక, మొదట వాగ్దానం చేసిన ప్రకారం రైతుల భూములకు కూడా నీరు నివ్వాలని ధర్మసాగరం ప్రాంత రైతులు ఆందోళన చేస్తున్నారు. చెరువు విషయం పట్టించుకోక పదిఏళ్లుగా రైతులపంటలు నష్టపరచినందుకు ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం ఇవ్వాలనీ, గ్రామంలో పెట్టిన రిజర్వు క్యాంపు నెత్తివేయాలనీ ప్రజలు ఏక కంఠంతో డిమాండు చేస్తున్నారు.

ధర్మసాగరంలో పెద్దచెరువు వుంది. దీని నీటితో ధర్మసాగరం, మడిపల్లి, అనాసాగరం మొదలగు గ్రామాలలో ఇంచు మించు 8 వేల ఎకరం సాగు అయ్యేది. 10 ఏండ్ల క్రితం ప్రభుత్వం ఈ సాగు భూములను వీడుపెట్టించి, చెరువు నీటిని వరంగల్, హనుమకొండలకు సప్లయి చేయ ప్రారంభించింది. చెరువునుక్రమేణా పెంచి సాగుకుకూడా నీటినిస్తామని ఆనాడు ప్రభుత్వంచెప్పింది. కాని, పెంచడంమాట అటుంచి చివరకు మరమ్మతులు కూడా చెయ్యలేదు. నేడు వరంగలు – హనుమకొండలకు కూడ నీరు సరిగ్గా సరఫరా కావడం లేదు. నాలుగేళ్ళనుంచి అధికారంలో వున్న కాంగ్రెసు ప్రభుత్వంకూడ ఆ విషయాన్ని పట్టించుకోలేదు.

గత సంవత్సరం వర్షాభావం వలన చెరువు లోతట్టుబయట పడిపోయింది. కొందరు రైతులు దొరువులు తీసి రమారమి 100 ఎకరాలలో సాగు చేశారు. దొరువులలోని ఊటలు చెరువు నీటిని తగ్గిస్తున్నాయని మునిసిపల్ చైర్మన్ హయగ్రీవాచారి దగ్గరుండి ఆ చేలను మేపించి వేశాడు. పైగా పైరు వేసినందుకు పెనాల్టీలు ఎకరానికి 45 రు. ల వరకు వేశారు. ఇది చాలనట్లు రైతులపై కేసులు బనాయించారు.

పండుతూన్న భూములనుండి నీటిని మళ్ళించి ఎండబెట్టినందుకు ప్రభుత్వం రైతులకు ప్రతిఫలం యివ్వవలసివుంది. హనుమకొండలోనే బాలసముద్రం చెరువును ఎండబెట్టినందుకై, దానిక్రింద సాగుభూమివున్న మన్ మోహన్ సింగ్ అనే భూస్వామికి ప్రభుత్వం 40 వేల రూపాయల నష్టపరిహారం యిచ్చింది. కాని పంటలు చెడిన బీదరైతుల 8 వేల ఎకరాలకు ఏ విధమైన పరిహారం ఇవ్వలేదు.

పైగా, పరిహారం కోసం చేస్తూన్న ఆందోళనను ఆణచేటందుకై ధర్మసాగరంలో ప్రభుత్వం ఒక రిజర్వు క్యాంపును తెరిచింది. వీరి దురంతాలకు మితిలేదు. స్త్రీలను బాధిస్తున్నారు. రైతులు మొదలగువారి కాయకష్టాన్ని దోచుకొంటున్నారు.

ప్రభుత్వం వెంటనే రిజర్వు క్యాంపును ఎత్తివేయాలి.

ధర్మసాగరం చెరువును విస్తృతపరచి వరంగల్, హనుకొండలకు నీటి సప్లయిలతోపాటు, భూములకుకూడా నీటినివ్వాలి.

ఇంతకాలం కలిగిన పంట నష్టానికి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి.

ఈ డిమాండులపై నేడు వరంగలు తాలూకా ప్రజానీకం ఆందోళనకు పూనుకొంది.

ఆత్మరక్షణ తప్ప ఫ్రెంచివారికి మరేమీ సాధ్యంకావడంలేదు

లావోస్ పరిస్థితులు

పారిస్, మే 16

లావోస్‌లో ఫ్రెంచి సేనలప్పుడు కష్టం ఇష్టాలు తప్ప మరేమీ చేయలేక పోతున్నట్లు ఫ్రెంచి అధికార వార్తా సంస్థ వలన తెలుస్తోంది. లువాంగ్ ప్రబాంగ్ వద్ద, పాక్సే నగరం ప్రాంతంలో, మెకాంగ్ నది సమీపంలో కేంద్రీకృతమైన లావోస్ ప్రజా సేనలను ఫ్రెంచివారు ఏమీ చేయలేకపోతున్నారట.

సయాం – లావోస్ సరిహద్దు ప్రాంతంలోఉన్న రోడ్డు మీదా, మెకాంగ్ నదిమీదా గస్తీ చర్యలతోనే వారు సంతృప్తి పడుతున్నారట.

ఇంపీరియల్ ప్రిఫరెన్స్‌కు స్వస్తి

బర్మా ప్రభుత్వపు చర్య

రంగూన్, మే 16

బర్మా ప్రభుత్వం యితర దేశాల నుంచి వచ్చే సరకులపై విధించే దిగుమతి సుంకాల విషయంలో ఇంతవరకు పాటిస్తూ వచ్చిన ఇంపీరియల్ ప్రిఫరెన్స్ పద్ధతికి స్వస్తి చెప్పడానికి నిర్ణయించుకుంది.

కొన్ని సంవత్సరాల క్రిందట బ్రిటన్ పలుకుబడికిందఉన్న దేశాలన్నీ కలిసిదిగుమతి సుంకాల విషయంలో యితర దేశాలకంటే ఎక్కువ సౌకర్యాలిచ్చుకోడానికి చేసుకున్న ఒప్పందము ఇంపీరియల్ ప్రిఫరెన్సు.

బర్మా యీ పద్ధతికి స్వస్తి చెప్పడం వల్ల ఇండియానుంచి బర్మాకు ఎగుమతి చేయబడే బట్ట, బొగ్గు, జనపనార మొదలైన వాటిపై ఇప్పటికంటే యెక్కువ సుంకాలు విధింపబడి, వాటి ధర హెచ్చుతుంది. జపాన్‌నుంచి దిగుమతి అయే సరుకులు చౌకగా లభిస్తాయి.

అంటే ఆగ్నేయాసియాలో జపాన్ తన పలుకుబడిని విస్తరించుకోవడం తుందన్నమాట.

పంచాయితీ ఎన్నికలు

మరికొన్ని గ్రామాల ఫలితాలు

నడికూడి, మే 16

గుంటూరుజిల్లా పల్నాడుతాలూకా నడికూడి గ్రామ పంచాయితీ ఎన్నికలు మే 15 న జరిగాయి. తాలూకా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ మందపాటి నాగిరెడ్డి అధ్యక్షులుగాను, కమ్యూనిస్టుపార్టీచే బలపరచబడిన శ్రీ గోళ్ళ మంగయ్య, గోళ్ళ సుబ్బయ్య, తంగెడ వీరేశ్వరరావు, జాజుల వీరారెడ్డి, ఈదా అప్పిరెడ్డి, రామానుజపు బుచ్చయ్యగార్లు సభ్యులుగాను పోటీ లేకుండా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

వేమూరు

గుంటూరుజిల్లా వేమూరు గ్రామ పంచాయితీ ఎన్నికలు మే 16 న జరిగాయి. అభ్యుదయ వామపక్ష కృషిఫలితంగా గ్రామంలో ఐక్యసంఘటన యేర్పడి శ్రీ లంకా వెంకయ్య అధ్యక్షులుగాను శ్రీ దాసం జాన్ తదితరులు సభ్యులుగాను, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నాలుగు వామ జిల్లాలకే చేలలో సజ్జ విత్తనం!

ఎండ తీవ్రతకు మొక్కలు వాడిపోవడంతో చిత్తూరు క్షామపీడిత రైతాంగం నిరాశ

['విశాలాంధ్ర' విలేఖరి]

చిత్తూరు, మే 16

చిత్తూరుజిల్లా క్షామపరిస్థితులు రోజురోజుకు విషమిస్తున్నవి. ఈ నెల మొదటివారంలో పడిన కొద్దిపాటి వర్షాలకు పెట్టిన సజ్జపైర్లుకూడ ఎండిపోతున్నవి. వలసలు పోవడం మామూలైంది; బడులలో పిల్లలు హాజరుతగ్గడం ఉపాధ్యాయుల నిరుద్యోగానికి దారితీస్తున్నది.

రాయల్‌చెర్వుఫిర్కా గంగిరెడ్డిపల్లె, గరికపల్లె, కమ్మకండ్రిగ వగైరా గ్రామాలలోను, వాటికి సంబంధించిన హరిజనవాడల్లోను, సెంటూ, కుంటాతప్ప సాగుబడిలేదు. మే నెల మొదటి వారంలో పడ్డ ½ పదును వర్షపు చినుకుల ఆసరా జూసుకొని అనేకమంది రైతులు సజ్జ విత్తారు. ప్రస్తుతం అది మూడు అంగుళాల మొలక. బావుల్లో నీళ్ళులేవు గాబట్టి పుదయం మొదలు సాయంత్రం వరకు వరుణదేవుణ్ణి చూస్తున్నారు. బెజవాడ, భద్రాచలంలోవలె యిచ్చట కూడ రాళ్ళు బ్రద్దలయ్యే ఎండలు గాస్తున్నాయి. రాత్రి 12 గంటలవరకు వెచ్చని వడగాలులు వీస్తున్నాయి. ఇంకా రెండు లేక మూడు దినాలలోపల వాడుతున్న అసజ్జ మొలకలు పూర్తిగా ఎండిపోతాయి. రైతులు అమ్ముకున్నవిపోగా మిగిలిన పశువులకు కసువులేక రాగి, వేప, మామిడి ఆకులు మేపుకున్నారు.

వలసలు

పంటలు పండక త్రాగేందుకు గంజి అయినా లేక హరిజనులే గాదు ఒక మాదిరి రైతులుకూడ బిళ్ళ యిళ్ళు (వెంకటిళ్ళు) సహితం వదలేసి యితర ప్రదేశాలకు వలసలు వెళుతున్నారు. గంగిరెడ్డిపల్లె, గరికపల్లె, పద్మనళ్ళిపురం సంజీవరాయపురం, వగైరా 10 గ్రామాలనుంచి, 8 హరిజనవాడలనుంచి షుమారు 600 మంది కాళీనాస్తి, సెల్లూరువైపు వలసలు వెళ్ళారు. హరిజనవాడల్లో ఒకటి రెండు కుటుంబాలు మాత్రం గ్రామాలను కనిపెట్టుకుని మిగిలినాయి. గంగిరెడ్డి పల్లెనుంచి మంచి రైతుకుటుంబాలు వేమగుడ్డం కానక బండ్లు కట్టుకుని తిరుపతి పట్టణంలో బాడుగ తోలుకొని జీవిస్తున్నారు. కొద్దిమంది చిట్టచివరి సగానట్రా అమ్మి యింటికొకటి రెండు ఎనుములు కొనుక్కొని, ఆపాలు తమకు 7 మైళ్ళు దూరాన వున్న తిరుపతికి ప్రతినిత్యా తీసుకొని పోయి అమ్ముకుంటూ ఆపూట కాపూట గడుపుకుంటున్నారు. 150 గుంటల భూమందు, సంవత్సరానికి తేలికగా 100 మూటల వడ్లు, 50 మూటల యితర నట్టి ధాన్యం పండించే గంగిరెడ్డిపల్లె చెంగారెడ్డిగారు తన రెండు మోటబావుల క్రింద కలిసి 9 మూటల ధాన్యాన్ని పండించాడు. దివ్యమైన నిష్ఠతోనిని పదిమట్టులతోలేక, ప్రయత్నదరువుపై బయటికిపోయి ఆత్మాభిమానాన్ని చంపుకోలేక ఆరైతు ఏనాడో ఆగ్రామంలోనే కాలాన్ని వెళ్ళబుచ్చుతున్నట్లు మాకు చెప్పాడు. సత్యంగా పంటలు పలుకుతున్నప్పుడు యీ గ్రామంలో పాలను కైవల్యాల కుటుంబాలు చిల్లరవ్యాపారంమీద జీవిస్తుంటేవి. నేడు మూడు కుటుంబాలు లేచి వెళ్ళిపోయారు.

బలవంతపు చందాలతో ప్రసూతి గృహనిర్మాణం

అందోల్ తాలూకా తాశీల్దారు దురంతాలు

తాలూకా కాంగ్రెసు కార్యదర్శి మద్దతు

అల్లూరుగ్రం, మే 10

జోగిపేటలో ప్రసూతి గృహనిర్మాణానికై చందాలు వసూలు చేసే పేరుతో అందోల్ తాశీల్దారు, తాలూకా కాంగ్రెసుకార్యదర్శులు సులుగంటి చంద్రప్ప పోలీసుసాయంతో గ్రామాలను కల్లోల పరుస్తున్నారు. ఈ దుశ్చర్యలను వెంటనే ఆపించాలని రైతు-కూలీ సంఘాలు ఆందోళన చేస్తున్నాయి.

మెదక్ జిల్లా అందోల్ తాలూకా తాశీల్దారు, తాలూకా కాంగ్రెసు కార్యదర్శి సులుగంటి చంద్రప్ప పోలీసుల సాయం తీసుకొని జోగిపేటలో ప్రసూతి గృహం కట్టిస్తామనీ, దానికి చందాలు కావాలనీ తాలూకా ప్రజలను దండిస్తున్నారు. ప్రతివారూ ఎంత ఇవ్వాలో తామే నిర్ణయించి బలాత్కారంగా వసూలు చేస్తున్నారు.

ఇవ్వలేనన్న గృహస్థుల ఇండ్లలో జొరబడి గృహోపకరణాలు, ధాన్యం వీసులలో పోయిస్తున్నారు. తిండికై పెట్టుకొన్న గింజలకు లైసెన్సులున్నాయా అని బెదిరిస్తున్నారు. ఆడవాండ్లను అవమానకరంగా మాట్లాడుతున్నారు.

అల్లూరుగ్రామప్రజలు ఈ దౌర్జన్యాలను ప్రతిఘటించారు. కాంగ్రెసు కార్యదర్శి చందాలు విధించగా "ఇవ్వడానికి మావద్ద కాగ్రాబాద్, చిన్నూరులలో దోచుకున్న సొమ్ములేవి" నిదారికి రిలాకారు. కొలిమి పల్లెల కాలంలోనూ, రజాకార్ల కాలంలోనూ, సులుగంటి చంద్రప్ప వారా గ్రామాలను దోపించి ధనం చేకూర్చుకొన్నాడని ఇక్కడ అందరికీ తెలిసిన రహస్యం. ఆ విధంగా దోచబడిన గ్రామాలలో కాగ్రాబాద్, చిన్నూరులున్నాయి.

ప్రజల ప్రతిఘటనను సహించలేని చంద్రప్ప "ఆ గ్రామాలు రాత్రివేళ దోపిడీ అయాయేగాని, మీ పూరు పగలే దోపిస్తాన"ని గంతులు వేశాడు. మరొక విధంగా సాధ్యంగాక ఇంట్లో తిండికి పుంజుకొన్న గింజలకు లైసెన్సులు కావాలని తాశీల్దారుచేత అల్లరి చేయిస్తున్నాడు.

ప్రభుత్వం వెంటనే కలిగించుకొని పీడితుల దురంతాలు నిలుపాలని రైతు కూలీసంఘాలు ఆందోళన చేస్తున్నాయి.

రాజమండ్రిలో అగ్నిబాధితులకు సహాయం

రాజమండ్రి తంబాలపేట, మతం వీధి, లింగంపేటలలో అగ్నిప్రమాదాలు జరిగాయి. సుమారు 1000 మంది అగ్నిబాధితులకు స్థానిక సమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన భోజనాలు ఏర్పాటు చేసింది. నిత్యావసరాలు వసూలు చేయుటకు కృషి చేస్తున్నారు.

ఆంధ్రా యూనివర్శిటీ

బి. ఏ. ఆనర్సు; బి. ఎస్. సి. ఆనర్సు; ఎం. ఎస్. సి; బి. ఎస్. సి; బి. కాం; పరీక్షా ఫలితాలు

వాల్తేరు, మే 17

ఈ వేడాదిమార్చి – ఏప్రిల్ నెలలో జరిగిన దిగువ పరీక్షలలో ఉత్తీర్ణులయినవారి సంఖ్యల ప్రావిజనల్ పట్టికను ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారు ప్రకటిస్తున్నారు.

బి. ఎస్. సి. (డిగ్రీ) పరీక్ష

1 వ పార్టు (ఇంగ్లీషు)

5 9 116 117 18 19 20 21 22 23 24 25 26 27 28 29 30 32 34 35 36 37 38 39 40 42 43 45 46 47 48 49 50 51 52 54 55 56 57 58 59 60 61 62 63 64 65 67 68 69 70 71 72 73 74 75 76 78 79 80 81 82 83 84 85 86 87 91 225 226 27 28 29 30 31 32 33 34 35 36 37 38 40 41 43 44 45 47 48 49 50 51 52 53 55 56 57 58 59 60 61 63 64 65 66 67 68 69 72 500 502 04 05 07 08 10 20 21 26 28 29 30 32 33 34 35 36 38 40 41 45 46 47 49 50 51 52 53 55 56 58 59 61 65 69 71 72 75 76 77 78 82 83 84 85 86 87 88 89 90 92 93 96 601 602 04 05 06 09 10 11 12 13 14 15 16 17 19 27 30 31 33 34 35 36 37 38 39 42 43 44 45 46 47 49 50 55 56 58 59 60 66 67 732 733 34 35 36 37 39 43 43 45 48 49 51 52 53 55 56 57 58 59 60 62 63 64 65 66 67 68 69 70 71 75 77 78 79 859 860 61 62 63 64 66 68 69 70 71 72 73 74 75 76 77 78 79 80 82 83 84 85 87 88 89 90 91 92 94 95 96 97 98 99 900 901 02 03 04 05 06 08 09 10 11 12 13 14 15 16 19 20 21 24 25 26 27 28 29 30 31 32 33 34 73 77 78 79 80 81 82 83 84 85 87 88 90 91 92 94 95 96 97 98 99 1000 1002 03 04 05 06 96 97 98 99 1100 1102 03 04 05 08 09 10 11 12 13 15 17 18 19 21 22 23 26 27 28 30 31 34 35 39 41 42 43 44 45 73 74 75 76 77 78 79 82 83 85 87 1250 1251 52 53 54 55 56 58 59 60 64 65 66 68 69 70 71 73 74 75 76 77 78 79 80 81 82 83 85 86 87 88 91 92 93 94 95 97 1300 1301 04 05 06 07 1459 1461 62 63 66 67 68 69 71 73 76 77 78 80 81 82 83 84 85 86 87 88 90 92 94 95 96 97 98 99 1500 1502 03 04 05 06 07 08 09 10 12 13 14 15 16 17 18 19 20 21 23 24 25 26 27 28 30 32 33 34 40 81 82 83 84 85 86 87 88 89 92.

ఈ దిగువ సంఖ్యలు గల వారి ఫలితాలు తర్వాత ప్రకటింపబడును.

ఉపాధ్యాయుల నిరుద్యోగం

ఇప్పటి 1936 లో ప్రాథమిక పాఠశాల ప్రారంభించినప్పటి నుంచి 5 మంది వుపాధ్యాయులు పనిచేస్తూ వచ్చారు. గ్రామాన్ని ఆవరించిన కరువు వారికీ సోకింది. వలసపోయిన పిల్లలవల్ల హాజరుపట్టి తగ్గి ఏప్రియల్ నెలకంతా వుపాధ్యాయులముగ్గురే అయినారు. మళ్ళీ నేడు పోతున్న వలసలవల్ల ఒక్క ఉపాధ్యాయునికంటె అదనం అనవసరం కావచ్చునని ఆ గ్రామస్థులు చెప్తున్నారు.

గురప్పగారి పల్లె హరిజనవాడ, సారకాయలపల్లె, మాదిగవాడ, రాచిల్లివారి పల్లె హరిజనవాడలనుంచి 60 కుటుంబీకులు వలస వెళ్ళారు. బలిజపల్లెనుంచి 5 కుటుంబాలు, కొల్లాగుంట, పెట్టూరు, కమ్మపల్లె హరిజనవాడల నుంచి, గంగమాంబాపురం, అలివేలు మంగతాయారామానం వగైరా గ్రామాల నుంచి షుమారు 200 మంది వలసలు వెళ్ళారు. గంగిరెడ్డిపల్లెకు చుట్టుపట్ల 2 మైళ్ళలోపల ఒక్క గంజిసత్రమైనా లేదు. ఈ గ్రామానికి చుట్టూ కరువు నాల తీవ్రంగా వున్నప్పటికి సంస్థానపాలనలో కాంగ్రెసువలె బలపరచలేని గాబట్టి మీకు ప్రభుత్వ సహాయము అందదు అని కాంగ్రెసు యం. యల్. ఏ., యం. యల్. సి. లు చెప్పినట్లు.

115 131 141 144 242 501 509 15 18 19 22 23 31 37 39 48 60 68 70 80 94 95 99 600 608 20 21 23 26 29 32 41 48 51 63 746 761 867 881 86 93 917 922 74 76 86 89 1001 1101 1114 20 24 25 32 80 1284 1296 98 99 1303 1464 1465 70 75 93 1511 1531 91 93.

2 వ పార్టు (ఆప్షనల్ బ్రాంచెస్)

1 వ శ్రేణి: 10 12 23 25 28 38 47 51 83 97 194 197 198 207 208 14 16 85 88 97 303 334 38 58 59 66 68 70 78 80 400 413 30 40 43 46 47 65 71 82 88 705 775 84 85 89 97 801 804 05 06 09 10 11 12 14 15 17 20 22 23 30 31 32 33 36 37 46 47 48 939 945 49 57 70 1010 1015 41 42 55 73 1152 1194 97 98 1201 1210 13 39 41 1310 1313 19 23 24 26 35 36 40 41 48 52 59 68 74 88 92 96 97 1456 1552 1553-ఎ 54 70 71.

2 వ శ్రేణి: 4 6 11 13 15 19 21 26 42 46 59 60 86 88 90 94 95 101 195 96 200 204 09 13 15 17 78 79 84 90 96 337 344 45 48 51 52 53 56 63 73 79 84 86 87 90 91 431 432 33 42 52 63 64 70 76 77 78 80 85 87 89 95 667 671 72 74 79 80 82 83 88 91 93 95 96 700 701 02 03 06 08 87 91 96 98 99 807 818 21 23 35 40 42 44 45 49 50 51 940 42 56 60 71 72 1013 1016 21 23 24 40 43 46 49 72 74 76 79 81 93 1155 1167 93 99 1209 1211 14 19 31 33 34 35 40 1311 1314 16 17 37 39 42 45 47 53 63 65 67 73 89 91 93 1400 1401 04 18 19 25 26 36 1542 1544 50 51 53 69 77 78.

3 వ శ్రేణి

16 17 20 41 44 45 57 96 190 203 205 06 18 77 87 98 304 33 35 41 63 72 408 426 38 55 69 74 79 81 83 86 677 685 86 90 778 780 83 88 843 951 963 64 69 1007 1013 14 56 59 1149 1161 1232 1325 1350 79 86 93 1402 1422 55 1558 1559 65 79.

2 వ పార్టు ఎ (మైన్ సబ్జక్టులో ఉత్తీర్ణులు)

9 24 32 35 37 62 69 70 71 73 74 75 77 84 92 102 191 99 211 212 73 81 89 93 99 313 326 40 67 69 74 75 76 82 94 97 401 411 15 23 24 25 35 39 44 45 66 73 75 90 666 668 70 73 76 84 87 89 92 97 98 99 704 707 09, 19 29 82 85 819 834 941 946 61 67 1005 1006 09 19 20 22 48 54 66 77 1156 1158 63 86 92 1205 1206 08 12 15 26 27 29 37 1331 1344 49 56 60 66 81 87 95 1406 1420 21 23 24 28 29 30 31 32 33 35 38 39 1537 1540 43 46 47 56 57 60 63 66 76 80.

2 వ పార్టు బి. (సబ్సిడియరీ సబ్జక్టు)

18 27 30 50 54 66 79 103 105 08 223 317 320 27 28 30 31 32 92 418 450 58 61 68 92 93 710 711 13 16 17 24 27 839 855 58 959 965 1025 1026 39 67 86 94 1162 1170 1217 1230 21 22 23 42 49 1329 1331 34 62 76 78 80 82 84 85 1413 1415 16 41 50 53 54 57 58 1567 1572 73 74.

ఈ దిగువ సంఖ్యలవారి ఫలితాలు తర్వాత ప్రకటించబడును 280 484 1044 1169 1202.

14, 1038 సంఖ్యలవారి ఫలితం నిలుపబడింది.

బి. ఏ. ఆనర్సు డిగ్రీ పరీక్ష

1 వ పార్టు

1 2 5 8 9 10 12 14 17 18 19 20 21 22 23 25 26 29 30 32 33 34 35 36 39 40 43 45 46 47 50 51 53 54 60 61 69 78.

ఇంగ్లీషులో: 27 44 62 63 65 67 68 72 80 81.

అనువాదములేక ఆ సంబంధమైన సబ్జక్టులో వుత్తీర్ణులు: 3 6 13 16 37 41 48 49 52 58 74 87 88 89 90 92 94 97 98.

ఈ దిగువ సంఖ్యలుగల వారి ఫలితాలు తర్వాత ప్రకటింపబడును: 4 7 11 15 24 28 31 38 42 57 59 64 66 70 73 76 77 82 84 85.

బి. ఎస్. సి. (ఆనర్సు) డిగ్రీ పరీక్ష

(టెక్నాలజీ మైన్‌కాదు)

1 వ పార్టు

191 192 93 94 97 98 99 200 203 04 05 07 08 09 10 11 13 14 15 16 18 20 21 22 24 25 27 28 29 31 34 35 38 39 40 41 44.

ఇంగ్లీషులో: 230 243 45 48.

అనువాదంలో: 212 219 36 47 51 53 60 63 64 66 67 69 70 71 72.

ఈ దిగువ సంఖ్యల ఫలితాలు తర్వాత ప్రకటించబడును.

195 196 201 202 06 17 23 32 37 42 46 49 50 52 54 55 56 57 59 61 62 65 68.

బి. కామ్(డిగ్రీపరీక్ష)

1 వ పార్టు (ఇంగ్లీషు)

1 వ శ్రేణి: లేదు.

2 వ శ్రేణి: 125 209 1313 1438.

3 వ శ్రేణి: 109 112 13 15 16 17 18 19 20 21 23 24 26 27 28 29 32 33 34 35 36 41 44 45 47 49 50 51 52 53 54 58 71 72 73 77 80 81 82 83 84 85 86 88 92 95 96 97 99 500 501 02 03 04 07 10 11 12 14 15 16 17 26 27 29 32 33 35 36 37 43 44 46 47 48 49 51 52 53 54 55 56 57 58 60 62 63 64 65 67 68 69 70 71 72 81 82 84 88 788 89 91 93 96 98 801 802 04 06 10 11 12 15 18 23 24 26 27 29 30 31 33 36 45 46 52 53 55 56 58 59 60 62 64 66 68 69 74 75 76 77 80 83 87 88 90 1000 1004 05 06 07 09 12 13 14 15 19 20 21 26 29 30 31 32 34 35 39 40 41 43 44 45 47 48 50 51 52 53 54 58 60 68 70 76 77 1272 1274 76 78 85 86 87 88 90 92 93 94 95 96 97 1303 1304 05 06 08 15 17 20 21 22 30 35 37 1417 1418 19 22 23 24 25 34 35 39 41 42 48 51 52 53 56 57 62 63 64 70 72 1545 1550 51 52 55 57 58 59 60 62 64 65 67 68 70 71 73 74.

ఈ దిగువ సంఖ్యలు గలవారి ఫలితాలు తర్వాత ప్రకటించ బడతాయి.

228 242 476 493 505 530 45 59 61 799 805 809 16 81 1037 1061 1265 1269 70 73 75 98 1300 1309 19 26 28 1455 1458 1542 53 66.

ఈ దిగువ సంఖ్యలు గలవారి ఫలితాలు నిలుపబడినాయి.

136 218 243 248 538 540 1016 46 49 59 1302 1311 1420 28 36 49 50 1546 48 56.

2 వ పార్టు (హిందీ)

1 వ శ్రేణి: 484 మాత్రం

2 వ శ్రేణి: 121 815 1006 1278 1438.

3 వ శ్రేణి: 109 113 19 22 24 25 32 212 214 15 17 19 20 21 22 23 24 26 33 34 35 40 41 45 47 51 52 65 66 471 473 73 77 81 82 87 91 95 96 97 98 500 503 06 07 10 11 12 13 14 17 24 25 26 27 28 33 36 37 41 42 43 44 46 75 96 789 790 94 95 96 98 800 801 07 11 13 18 20 22 23 27 30 31 32 33 34 38 43 45 51 52 53 55 56 57 60 66 67 69 85 86 88 92 1000 1001 02 04 05 07 08 09 10 11 12 13 14 15 17 18 19 20 21 28 30 31 33 35 40 45 47 51 52 53 58 60 62 69 80 83 89 1265 1272 77 81 84 85 87 88 90 91 93 95 96 1301 1303 08 14 1417 1418 19 21 23 33 30 31 33 34 35 37 39 40 42 43 44 45 48 53 55 54 56 57 59 60 61 73 76 1543 1544

(మిగతా 4 వ పేజీలో)

రేడియో

మే 20 : బుధవారం

విజయవాడ (357.1 మీటర్లలో)

ఉదయము: 7-0 (తె. వా); 7-15 మద్రాసు వలె; 7-30 మద్రాసు వలె; 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 1-0 మద్రాసు వలె; 1-30 మద్రాసు వలె; 1-40 (హిం. వా.); 1-50 (తె.వా); 2-0 మద్రాస్ వలె; 2-10 హిందీపాఠం; 4-0 గానసుధ; సాయంత్రం: 5-30 నూకల చిన్నసత్యనారాయణ; 5-50 పి. రమణయ్య: సారంగి; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణము; 6-15 సంగీత శిక్షణ; 6-30 గ్రామస్థుల కార్యక్రమము; 7-0 (తె. వా); 715 గ్రామస్థుల కార్యక్రమము; 7-30 కల్పలత; 7-45 స్వీయ కవిత సి. హెచ్. మంగరాజు; 8-0 నిలితెరలు నాటిక రచన: హిత్రశ్రీ; 8-30 నూకల చిన్న సత్యనారాయణ; 9-0 (ఆం. వా); 9-15 సాజిక్ ఆలీఖాన్: వీణ; 9-30 సమాప్తి.

మద్రాసు (బి) (270.3 మీటర్లలో)

ఉదయము: 7-0 (తె. వా); 7-15 డి. కె. పట్టమ్మాళ్; 7-30 వీణ; మధ్యాహ్నం: 12-0 కార్మికులకార్యక్రమము; 12-30 వయొలిన్; 1-0 గీత మాలిక; 1-30 (ఆం. వా); 1-40 గీత మంజరి; 1-50 (తె. వా); 2-0 గోటు వాద్యము; 2-10 హిందీపాఠము; 2-30 రామనాటకం; 4-0 వి. అనంతరామన్; 4-30 పాశ్చాత్యసంగీతం; సాయంత్రం: 5-30 భజన్; 6-15 టి. చౌడయ్య: వయొలిన్; 6-30 గ్రామస్థుల కార్యక్రమము; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమము; 7-30 జంతుసమ్మేళనం; 7-45 పుస్తక సమీక్ష; డాక్టర్ శ్రీపాద గోపాలకృష్ణమూర్తి; 8-0 విజయవాడవలె; 8-30 కే. వి. లక్ష్మి; 9-30 వేణువు; 10-0 గానలహరి; 10-30 సమాప్తి.

హైద్రాబాదు (411.0 మీటర్లలో)

ఉదయము: 7-0 (తె. వా);7-15 జె. నటరాజన్; 7-45 అంబాదాస్ ఆప్టే; 8-0 (ఆం. వా); 8-15 (హిం. వా); 8-30 మహ్మద్ వజీర్: 8-45 ఎల్. రాయన్న: క్లారినెట్; 8-55 అంబాదాస్ఆప్టే; మధ్యాహ్నం: 12-30 మంగళ్ గాన్; 12-50 (ఆం. వా); 1-0 బడేగులామ్ అలీఖాన్; 1-00 శాస్త్రీయ సంగీతము; 1-30 గేయమాల; 1-50 (తె. వా); సాయంత్రం: 5-30- అనౌంచ్చో: 6-0 ఎల్. రాయన్న: క్లారినెట్; 6-10 స్థానిక ప్రకటనలు; 6-15 రోషన్ అలీ; 6-30 మహమ్మద్ వజీర్; 6-45 గ్రామసీమ; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ; 7-45 (క.వా); 8-0 (ఉ. వా); 8-15 పుస్తక సమీక్ష 8-30 కె. పుష్ప; 9-0 (ఆం.వా.) 9-15 నాటిక ఉర్దూ; 9-45 రోషన్ అలీ; 10-15 సమాప్తి.

ప్రకటన

కర్నూలుజిల్లా మార్కాపురం తా॥ మేడపిగ్రామంలో లేటు నా పినతండ్రి శ్రీధర వెంకట్రాయుడుగారి కుమార్తె సత్యనారాయణ బ్రహ్మచారిగా వుండి 35 సం॥ కలిగి అప్పులు చేయకుండా చనిపోయినాడు. సదరు సత్యనారాయణకు నేను ముఖ్యవారసుడను. ఆయనతల్లి శేషమ్మగారు ఆయన తాలూకు యావదాస్తిని అన్యాక్రాంతము చేయకూడదనిపట్లు తెలియుచున్నది. శేషమ్మగారు జీవితకాలంవరకే అనుభవించే హక్కు గలదుగాని ఆమెకు హక్కు ఆమెకులేదు. కాబట్టి ఆమె ఆస్తిని నిక్రయం వగైరాలు చేసేయెడల చెల్లనేరదని యిందుమూలముగా తెలియచేయడమైనది.

శ్రీధర గురవయ్యనాయుడు.

తెనాలి, 17-5-53.

రు 30/- బహుమానం

మాశీమన్మథుడు వారంరోజులనుంచి కన్పడుటలేదు. వయస్సు 2 సం॥ లు. 1½ గజం ఎత్తు. 3 అం. ల కొమ్ములు వుండి చివర 1 అం. వంపు తిరిగియున్నవి. నలుపురంగు. జాడ తెలిసిన వారికి పై బహుమతి యివ్వబడును.

చింతా సుబ్బారావు,

పోలాల, మానికొండపోస్టు (కృష్ణా)

చదవండి

సోషలిస్టుపార్టీ సిద్ధాంతాలు – ఆచరణ

— అబ్బయిగారి వెల: 0-10-0.

మంచిమన్ని ప్రణాళిక:

రచన:

శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య,

వెల: 0-6-0 మాత్రమే

పరీక్షా ఫలితాలు

(3 వ పుట తరువాయి)

45 47 49 50 52 55 57 58 59 60 61 62 63 64.

దిగువ సంఖ్యల ఫలితాలు తర్వాత ప్రకటించబడతాయి.

242 493 530 546 799 805 809 1037 1265 1269 1270 1273 1275 1298 1300 1309 1455 1458 1542 1553.

దిగువ సంఖ్యల ఫలితాలు నిలుపబడినాయి.

139 218 243 248 538 540 573 1016 1046 1049 1059 1302 1311 1420 1428 1436 1449 1450 1546 1548 1556 1578.

3 వ పార్టు

1 వ శ్రేణి : 167 926 1492

2 వ శ్రేణి : 55 337 691 692 694 898 935 1097 1099 1102 1104 1150 1154 1586 1597.

3 వ శ్రేణి : 11 12 19 25 29 30 34 39 42 43 44 45 46 48 51 59 66 68 73 81 142 44 46 47 49 50 52 53 59 60 62 72 80 81 82 87 88 92 93 280 83 84 89 92 97 300 02 03 06 07 08 10 14 26 32 33 39 40 44 48 60 61 66 67 72 77 79 82 83 89 92 406 14 17 18 20 26 580 602 09 15 20 26 32 35 36 38 39 41 46 47 54 55 56 57 62 65 66 68 73 76 78 79 80 81 83 84 89 700 08 20 34 41 44 45 52 888 97 99 902 03 04 07 09 10 12 13 14 18 20 25 29 31 32 33 34 35 36 38 42 43 45 49 56 59 62 63 1072 83 94 98 1105 08 10 14 24 26 28 30 32 35 36 37 38 39 40 44 45 46 49 52 53 64 65 66 75 83 99 1200 1347 53 54 55 59 60 63 75 76 77 80 81 84 85 87 90 95 97 1401 81 83 86 87 88 91 95 96 1500 01 03 04 06 07 08 12 13 17 20 25 30 31 32 34 36 76 82 84 87 88 93 94 1602 04 08 09 1618.

పార్టు 3 ఎ

7 13 20 22 35 36 37 41 47 58 67 71 77 80 92 93 95 143 51 65 71 96 281 309 38 49 51 410 12 22 39 43 613 24 25 30 31 40 42 43 61 72 87 706 19 21 31 32 48 50 51 55 61 63 65 66 893 896 900 911 21 23 27 28 53 54 57 58 68 70 73 75 76 78 79 1095 1148 1204 17 20 25 30 1368 1388 1402 04 05 09 90 97 1505 1603 1613 1626.

పార్టు 3 బి.

50 107 32 63 64 85 95 208 58 69 82 87 99 312 16 29 30 42 56 71 78 93 458 54 55 56 57 59 84 619 64 71 717 26 75 78 81 82 85 86 901 65 69 93 1070 1078 1103 07 13 22 25 57 59 74 77 91 1235 36 45 50 52 58 1335 50 62 79 92 99 1410 76 84 94 1541 80 1614 27 28.

1374 ఫలితం తర్వాత ప్రకటించబడును.

ఈ దిగువ సంఖ్యల ఫలితాలు నిలుపబడినాయి.

136 139 148 170 325 368 1170 1171 1373 1578 1592.

1100 1131 సంఖ్యలవారి ఫలితం రద్దుచేయబడింది. 1954 మార్చి ఏప్రిల్ వరకు యూనివర్శిటీ పరీక్షలు దేనికీ కూర్చోరాదు.

బి. ఎస్. సి. (ఆనర్సు) డిగ్రీ పరీక్ష

2 వ పార్టు [సబ్సిడియరీ]

బోటనీ [సబ్సిడియరీ]

2 వ శ్రేణి : 424 425 428 429 430 431 462.

3 వ శ్రేణి : 426 427 434 461 463.

జియాలజీ [సబ్సిడియరీ]

1 వ శ్రేణి : 405 మాత్రం.

2 వ శ్రేణి : 404 406 433.

3 వ శ్రేణి : 402 432.

బి. ఫారమ్

డిగ్రీ పరీక్ష 1 వ పార్టు

ఎలిమెంటరీ జూలాలజీ

1 వ శ్రేణి : 528 535.

2 వ శ్రేణి : 529 532 534.

3 వ శ్రేణి : లేదు.

(ఫార్మాక్యుటికల్ బాటనీ)

1 వ శ్రేణి : 532 మాత్రం.

2 వ శ్రేణి : 535 మాత్రం.

3 వ శ్రేణి : 528 529 534.

మెటీరియాలజీ

1 వ శ్రేణి ; 520 522 523 525.

2 వ శ్రేణి : 521 526 527.

3 వ శ్రేణి : 524 మాత్రం.

ఫార్మకోలజీ

1 వ శ్రేణి : లేదు.

2 వ శ్రేణి : 523 525.

3 వ శ్రేణి : 520 521 522 524 526 527.

బ్యాక్టీరియాలజీ

1 వ శ్రేణి : లేదు.

2 వ శ్రేణి : 520 521 522 523 524 525 526 527.

3 వ శ్రేణి : లేదు.

1 వ పార్టు - కెమిస్ట్రీ) ఫలితాలు తర్వాత ప్రకటించబడును.

530 533 536 సంఖ్యల ఫలితాలు తర్వాత ప్రకటించబడును.

ఎమ్. ఎస్. సి.

(మేథమెటికల్ ఫిజిక్సు)

లేదు.

అప్లయిడ్ ఫిజిక్స్ (ఫైనల్)

1 వ శ్రేణి : 559 560 562 563 566.

2 వ శ్రేణి : 561 564 567 568 569.

ఎం. ఎస్. సి. [స్టాటిస్టిక్సు]

1 వ శ్రేణి : 541 మాత్రం.

2 వ శ్రేణి : 542 మాత్రం.

విద్యార్థి ఆత్మహత్య

మెట్రిక్ పరీక్షలో మొదటి తరగతి రానందున

న్యూఢిల్లీ, మే 16

మెట్రిక్యులేషన్ పరీక్షలో మొదటి తరగతి రానందువలన 17 సంవత్సరాల విద్యార్థి ఇక్కడ కరోల్ బాగ్‌లో తన ఇంటిలో పిస్తోలుతో కాల్చుకుని అసువులు విడిచినాడు.

ఇండియా ప్రభుత్వంలో గెజిటెడ్ ఉద్యోగి కొడుకైన ఈ యువకుడు మెట్రిక్ పరీక్షలో రెండవ తరగతి సంపాదించాడు. పరీక్షా ఫలితాలు నేడే ప్రకటించబడినాయి.

దీనితో కుర్రవాడు నిరుత్సాహపడ్డాడు. తన తండ్రి పిస్తోలు తీసుకొని ఒక గదిలో తాళం వేసుకుని గుండెకు గురిపెట్టుకుని కాల్చుకున్నాడు. శబ్దం విని ఇంటిలోనివాళ్ళు అక్కడికి పరుగెత్తి చూడగా కుర్రవాడు చచ్చి పడివున్నాడు.

హంగరీలో నూతన ఎన్నికలు

వియన్నా, మే 17

హంగరీలో 60 లక్షలకు పైగా వోటర్లు నేడు ఎన్నికలలో పాల్గొన్నారు. కమ్యూనిస్టుల-కమ్యూనిస్టేతరులతో సంయుక్తంగా ప్రతిపాదించబడిన లిస్టుకు వోటర్లు తమ వోట్లను ఇస్తారు.

యుద్ధానంతరం ఈ ఎన్నికలు 4 వ సారి జరుగుతున్నాయి. హంగేరియన్ పీపుల్స్ ఇండిపెండెన్స్ ఫ్రంట్ ఆధ్వర్యాన రెండవసారి జరుగుతున్నాయి.

1949 ఎన్నికలలో నూటికి 94.7 మంది వోటు చేశారు. ఇప్పుడు నూటికి 98 మంది వోటు చేస్తారని అనుకొంటున్నారు.

ఎన్నికల నిబంధనలలో కొన్ని కొత్త మార్పులువచ్చాయి. 21 ఏండ్లకు బదులుగా 18 ఏండ్లకే వోటు లభించుతుంది. అంతేగాక ఫ్యాక్టరీలు, సహకార సంఘాలు, కార్మిక సంఘాలు, సైనిక పోలీసు దళాలు తమ ప్రతినిధులను నామినేట్ చేయవచ్చు.

బ్రిటన్‌తో ఒడంబడిక ఎంతోదూరాన లేదు!

ఈజిప్టు మంత్రి ఆశాభావం

కెయిరో, మే 17

"ఇప్పుడు ప్రతిష్టంభన ఉన్నప్పటికీ, బ్రిటిషు ప్రభుత్వంతో ఒడంబడిక ఎంతోదూరాన లేదు." అంటూ ఆంగ్లో ఈజిప్షియన్ రాయబారాలలో ఈజిప్టు రాయబారవర్గ కార్యదర్శి అయిన అలీదీన్ ఎల్ అబిద్ ప్రకటించాడు.

"అంతిమ నిర్ణయం గురించి ఈజిప్టు ఆశాభావంతో నేవుంది." అని అతడన్నాడు.

సూయజ్ కాలువ మండలంనుండి దఫాలవారిగా బ్రిటిషు సేనల తరలింపు విషయమై రిపోర్టుచేయడానికి ఆంగ్లో-ఈజిప్షియన్ ఉపసంఘం ఒకటి ఏర్పరచే విషయమై ఒడంబడిక కుదిరిందంటూ అబ్దిన్ వెల్లడిచేశాడు.

సూయజ్ కాలువ స్థావరాన్ని కాపాడేందుకు ఈజిప్టు సేనలకు సహాయపడే బ్రిటిష్ నిపుణుల విషయంకూడా ఒడంబడిక కుదిరిందన్నాడు.

సూయజ్ కాలువపై ఈజిప్టుకు సంపూర్ణ స్వాతంత్ర్యం ఉండాలనీ, బ్రిటిషు నిపుణులు ఈజిప్టు అధికారుల క్రింద ఉండాలనీ తాము కోరుతున్నట్లు తెలియజేశాడు. డల్లెస్ ప్రకటనకూడా ఈజిప్టు సిద్ధాంతానికి వ్యతిరేకంకాదని అబ్దిన్ అన్నాడు.

అల్లాబాద్ సమీపంలో అగ్ని ప్రమాదం

అల్లాబాద్, మే 18

ఇక్కడకు 16 మైళ్ళ దూరంలో ఉన్న పండెర్ గ్రామంలో అగ్ని ప్రమాద ఫలితంగా 16 వేల విలువలగల ఇండ్లూ, సామానులు సర్వనాశనమయ్యాయి.

కాంగ్రెస్ కార్యదర్శుల దేశపర్యటన

న్యూఢిల్లీ, మే 18

కాంగ్రెసు సంస్థను సుసంఘటితం చేసే నిమిత్తం కాంగ్రెసు ప్రధాన కార్యదర్శులు శ్రీ బల్వంతరాయి మెహతా, ప్రొఫెసర్ అగర్వాలాగార్లు దేశపర్యటన ప్రారంభించారు.

బల్వంతరాయి మొదట పెప్సు రాష్ట్రం వెడుతున్నారు. అగర్వాలా దక్షిణదేశం వెడుతున్నారు.

ప్రొఫెసర్ అగర్వాలా తమిళనాడ్, మలబార్, మైసూర్, కర్నాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లలో పర్యటన జరుపుతారు.

శ్రీ మెహతా పెప్సులో నాలుగు రోజులుంటారు. ఒక నెల రోజుల్లో ఆయన రాజస్థాన్, మధ్యభారత్, బీహార్, ఆంధ్రలలో పర్యటించుతారు.

ఢిల్లీనగరంపై మిడతల దండయాత్ర!

పాకిస్తాన్‌నుంచి బైలుదేరి తూర్పు పంజాబువిూదుగా ప్రయాణం

న్యూఢిల్లీ, మే 18

భారతదేశంపైన ఈ ఏటి మిడతల దండయాత్ర అప్పుడే ప్రారంభమైంది. భారత ఉపాధ్యక్షుడు శ్రీ రాధాకృష్ణ ప్రయాణం చేస్తున్న విమానంపై నిన్ననీ దండు దాడిచేయడంవల్ల ఒక గంటసేపు విమానం బొంబాయిలో ఆగిపోయింది.

ఈ వేళ ఈ మిడతల దండు ఢిల్లీ పరిసరాలలో వున్న ఒక భారత వ్యావసాయక పరిశోధక కేంద్రంలో దిగింది. అయితే ఈప్రభుత్వ వ్యవసాయ కేంద్రంలో పనిచేసే ఉద్యోగులు ఈమిడతలదాడిపైన ఎదురుదాడి జరిపి వాటినక్కడినుంచి తోలగొట్టారు.

అక్కడ నుండి లేచిన ఈ దండు తిన్నగా ఢిల్లీ చేరుకొని అక్కడ కొంతసేపు ఆకాశంలో పరిభ్రమించి ఉదయం 11 గంటలకు కోట్లా చేరుకుంది.

భారతదేశ ఈశాన్యసరిహద్దునఉన్న ఎడారుల్లోంచి ఈ మిడతల దండు బయలుదేరింది. కొద్దిరోజులక్రితమే ఆ ప్రాంతంలో కొన్ని దండులు కనిపించాయి. పాకిస్తాన్ నుంచి కొన్ని దండులు తూర్పుపంజాబువైపు దాడికూడా చేశాయి.

పాకిస్తాన్‌నుంచి బయలు దేరిన ఈ దండులు మొన్నటి రోజున పంజాబులోని గుర్గాన్‌పూరు, బలాఘరు, హోషియార్‌పూర్ జిల్లాలలో పలుతావుల కనిపించాయి.

ఈ దండు వైశాల్యం పావు చదరపు మైలు వుంటుంది. పంజాబు ప్రాంతంలో మొన్న కనిపించిన దండే నేడు ఢిల్లీ చేరుకొందని అభిజ్ఞులు భావిస్తున్నారు.

పబ్లిక్ అకౌంట్స్, ఎస్టిమేట్స్ కమిటీలు

ప్రజా సభనుండి సభ్యుల ఎన్నిక

న్యూఢిల్లీ, మే 16

1953-54 సంవత్సరానికి పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఎస్టిమేట్స్ కమిటీకి మే 15 వ తేదీన ఎన్నికలు జరిగాయి.

పబ్లిక్ అకౌంట్స్ కమిటీకి శ్రీ బి. దాస్, ఎస్టిమేట్స్ కమిటీకి శ్రీ అనంత శయనం అయ్యంగార్ అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు.

పబ్లిక్ అకౌంట్స్ కమిటీకి ప్రజా సభ నుండి ఈ క్రింది 14 మందిసభ్యులు ఎన్నుకోబడ్డారు :

రణవీర్ సింగ్ చౌదరి, హరి వినాయక పటాస్కర్, డాక్టర్ మోనో మోహన్‌దాస్ త్రిభువన్ నారాయణ సింగ్, యమ్. యల్. ద్వివేది, పండిట్ ముసీశ్వర్‌దత్ ఉపాధ్యాయ, ప్రొఫెసర్ యస్. యన్. అగర్వాలా, శ్రీ నారాయణదాస్, బెజవాడ రామచంద్రారెడ్డి, ఉమాచరణ్ పట్నాయక్, పండిత కృష్ణచంద్రశర్మ, కె. యమ్. వల్లతారస్, వి. పి. నాయర్ (కమ్యూనిస్టు) జి. డి. సోమని.

ఎస్టిమేట్స్ కమిటీ

ప్రజాసభనుండి ఈ క్రింది 24 మంది ఎస్టిమేట్స్ కమిటీకి ఎన్నుకోబడ్డారు:

సారంగధరదాస్, రాధాలాల్ వ్యాస్, దివేశ్వర శర్మ, నిత్యానంద కనుంగా, పండిత బాలకృష్ణ శర్మ; శివ రామ రంగోరానే, వి. వి. గాంధీ, ఉపేంద్రనాథ్‌బర్మన్, ఆర్. వెంకట్రామన్, బల్వంతరీ గోపాజీ మెహతా, డాక్టర్ సయ్యిద్ మహమ్మద్, తాకూర్‌దాసు భార్గవా, ప్రొఫెసర్ పి. పి. మాత్యు, శ్రీనివాస మల్లయ్య, రాయసం శేషగిరిరావు, అహమ్మద్ మెహిద్దీన్, గిర్రాజ్ శరణ్ సింగ్, డాక్టర్ సురేష్‌చంద్ర, మోహన్‌లాల్ సజ్జేనా, డాక్టర్ లంకా సుందరం, కడియాల గోపాలరావు (కమ్యూనిస్టు) వి. మునుస్వామి పి. యన్. రాజ్‌భోజ్ సర్దార్ దాల్ సింగ్.

ఎజ్జారు ధరలు

విజయవాడ, మే 18

(మధ్యాహ్నం గం. 1-0)

బంగారం ధరలు

మేలిమి :	పాట్లా	రు. 87- 8-0
	మూసా	87- 0-0
	నవరసం	58- 4-0
కొండి :	100 తులములు	164- 0-0
	1 తులము	1-10-6

ధాన్యం ధరలు

24 నెంబరు	రు. 32- 8-0
వంకసన్నాలు	30- 0-0
12 నెంబరు	28- 8-0
అక్కుళ్ళు	28- 0-0
కునుము	28- 0-0
కొడామణి	28- 0-0

బియ్యం ధరలు

24 నెంబరు	రు. 70- 0-0
వంకసన్నాలు	65- 0-0
12 నెంబరు	63- 8-0
అక్కుళ్ళు	62- 0-0
కునుము	62- 8-0
కొడామణి	62- 8-0

అపరాల ధరలు

మినుములు	240 పౌ॥	రు. 62- 0-0
కందులు	240 పౌ॥	రు. 45- 0-0
నల్లవెసలు మాగాణి	,,	రు. 53- 0-0
పచ్చవెసలు	,, 230 పౌ॥	52- 8-0
పచ్చవెసలు (పెట్టిది)	,,	68- 0-0
శెనగలు		58- 0-0
ధనియాలు 90 పౌ॥		33- 0-0
ఉలవలు		45- 0-0
ఆముదాలు		44- 0-0
పంచదార 229 పౌ॥ బస్తా		87- 0-0
బెల్లం మణుగు		7- 0-0
మిర్చి ,,	18-0-0	20- 0-0
పేరుశెనగ పప్పు 177 పౌ॥		81- 4-0
,, నూనె మణుగు		22- 7-0
,, కేక్ 160 పౌనులు		17- 4-0
,, వడ్డిపిండి 160 పౌ॥		18- 4-0
కొబ్బరి కాయలు 1,000		165- 0-0
పొలకొల్లువి		125- 0-0
కొబ్బరి నూనె డబ్బా		32-12-0
పసుపు పుట్టి		180- 0-0
సంచులు 100		92- 0-0

చదవండి

భారతదేశం

వెల : 2-4-0.

19—5—53

శ్రీమారుతి సినిమా

కన్నతల్లి

జి. వరలక్ష్మి, నాగేశ్వరరావు, వసంత

రెండు ఆటలు

శ్రీదుర్గాకళామందిరం

తండ్రి

బి. యస్. సరోజ, ప్రేమనజీర్

రెండు ఆటలు

శ్రీ లీలామహల్

KANGAROO

పంచరంగుల చిత్రం

మూడు ఆటలు

శేష్ మహల్

శుకరంభ

అంజలిదేవి, భరతభూషణ్

3 ఆటలు

శ్రీ సరస్వతి

ఏక్-దో-తీన్ (హిందీ)

మోతీలాల్, మీనా

మూడు ఆటలు

కావేషాలు పెంచుకుంటే కోసకు భిక్షాపాత్రే గతి

భారత పాకిస్తాన్ మైత్రీ ఆవశ్యకతను వివరిస్తూ శ్రీ వినోబా భావే హెచ్చరిక

దాల్బన్‌గంజ్, మే 17

భారత పాకిస్తాన్‌లమధ్య పరస్పర భీతి, అనుమానాలు ఎక్కువ అవడం, ఉభయుల మధ్య మైత్రీ సంబంధాలు లేకపోవడం మూలంగా ఈ దేశాలు రెండూ కోసకు భిక్షాపాత్ర చేతపట్టవలసి వస్తుందని ఆచార్య వినోబాభావే నేడిక్కడ హెచ్చరించారు.

ఒకరిపై మరొకరికి విశ్వాసంలేకపోవడంవల్ల అనవసరంగా ఆయుధ సంపత్తిని పెంచుకొనవలసి వస్తోందనీ దానివల్ల ఇతర అభివృద్ధి ప్రణాళికలు ఏవీ తలపెట్టడానికి దమ్ముడీ కూడా మిగలకుండా పోతోందనీ ఆయన పేర్కొన్నారు.

మీ భూదానయజ్ఞ మాత్రాలు ఇతర దేశాలకు కూడా అన్వయిస్తాయా అని ఒక విలేఖరి ప్రశ్నించగా ముఖ్యంగా ఆసియా దేశాలకు మాత్రం అనువర్తిస్తాయని శ్రీ భావే అన్నారు.

జపాను, ఇండోనేషియాలలో ఇప్పుడీ సమస్యను ఎదుర్కొనవలసి వస్తోందని ఆయన చెప్పారు.

భారత దేశంలో ఈభూమి సమస్య శాంతియుతంగా పరిష్కారం అవుతోందనీ దాని ప్రభావం ప్రపంచంలో ఇతరత్రా పడితీరుతుందని ఆయన వాకొన్నారు.

కొన్ని జిల్లాలు తమవంటే తమవి అని బెంగాలు బీహారు ప్రభుత్వాలు తగవులు పడుతున్నాయి. ఈవిషయమై మీ అభిప్రాయం ఏమిటి అని మరొక విలేఖరి అడిగిన ప్రశ్నకు సమాధానం యిస్తూ పూర్తి వివరాలు తమవద్ద లేనిదే తామేమీ చెప్పజాలమని శ్రీ భావే అన్నారు.

ఏమైనప్పటికీ భారతదేశం భాషా ప్రయుక్తంగా విభక్తమై తీరవలసిందే నని ఆయన అభిప్రాయం యిచ్చారు. అయితే ఈసమస్యను అక్కడక్కడ కాక మొత్తం దేశవ్యాప్తంగా ఒకేసారి పరిష్కరించడం ఉచితం అని శ్రీ భావే అన్నారు.

వర్కింగ్ కమిటీ తీర్మానాలు

[1 వ పేజీ తరువాయి]

మధ్య ఉత్తమ సంబంధాలు ఏర్పడటానికి దారితీయగలదనే ఆశాభావాన్ని కమిటీ వెలిబుచ్చింది.

ఇతర తీర్మానాలు

కమిటీ సమావేశానికి శ్రీ నెహ్రూ అధ్యక్షత వహించాడు.

ఇదిగాక కమిటీ మరో నాలుగు తీర్మానాలను ఆమోదించింది. (1) సాంఘిక, ఆర్థిక కార్యక్రమం, (2) జమ్మూ ఆందోళన, (3) భాషాపాలసీ, (4) బీహార్ కాంగ్రెసు వ్యవహారాలు.

సాంఘిక ఆర్థిక కార్యక్రమంపై చేయబడిన తీర్మానంలో అభివృద్ధి ముఖ్యంగా వ్యవసాయ సంస్కరణలు, పారిశ్రామికాభివృద్ధి విషయాల్లో యింకా త్వరితగతిని జరిగించాలని కోరింది. భూమి పరిమితి వగైరా విషయాల్లో అవసరమైన లెక్కలను తయారు చేయడానికి సత్వర చర్యలను తీసుకోవాలని కోరింది.

కొద్దిపాటి మొత్తాలను పొదుపు చేయడాన్ని ప్రోత్సహించడం, న్యాయ శాఖా విధానాన్ని సులభతరం చేయడము, గ్రామీణప్రాంతాలకు ఇన్‌స్యూరెన్సు విధానాన్ని విస్తరింప జేయడం, శ్రేయోదాయక రాజ్య అవసరాల కనుగుణంగా పరిపాలనా యంత్రాన్ని సరిచేయడం - వీటి అవసరాన్ని తీర్మానంలో వొక్కి వక్కాణించారు.

జమ్మూ ఆందోళనకు వెనుకనున్న కుట్ర

జమ్మూ ఆందోళనను దేశ ఆర్థిక, సాంఘికాభివృద్ధిని ఆటంకపరచడానికి పచ్చి అభివృద్ధినిరోధక, మతోన్మాద శక్తుల ప్రయత్నంగా ఒక తీర్మానంలో కాంగ్రెస్ వర్కింగుకమిటీ స్పష్టపర్చింది. అభివృద్ధినిరోధక ధనికవర్గాల ప్రయోజనాలకుప్రాతినిధ్యంవహించుతున్న మత సంస్థలు దేశఆర్థికాభివృద్ధి ఆటంకపరచడానికి పూనుకొన్నాయనికూడా తీర్మానంలో పేర్కొన్నారు.

"అభివృద్ధి నిరోధకత్వాన్ని మతత్వాన్ని ఏ రూపంలోనూ సహించలేదనీ, వాటిని రూపుమాపాలనీ తీర్మానంలో స్పష్టం చేయబడింది.

భాషా సమస్యపై చేసిన తీర్మానంలో జాతీయ భాషగా హిందీని ప్రోత్సహించాలని చెబుతూ, ఆయా ప్రాంతాల్లోని రాష్ట్ర భాషలకు తగిన ప్రోత్సాహం యివ్వాలనీ, బోధనా భాషగా అదేఉండాలనితెలియజేసింది. ప్రాథమిక పాఠశాలల్లో మాతృభాషే బోధనాభాషగా ఉండాలనే అభిప్రాయాన్ని తెలిపింది.

ఇండియాలో పుట్టి, ఇండియాలో అభివృద్ధి చెంది ఇండియాలో తగినంత మందిచే మాట్లాడబడుచున్న ఉర్దూ భాషకు తగినస్థానం ఇవ్వబడుతుందనే తన "నమ్మకాన్ని" కమిటీ తీర్మానంలో వెలిబుచ్చింది.

సమావేశానికి శ్రీ రాజగోపాలచారి, హరేకృష్ణ మెహతాబ్, సేట్ గోవిందదాస్ గార్లు తప్ప సభ్యులూ, ఆహ్వానితులూఅందరూ హాజరయ్యారు.

రాష్ట్రపతి ప్రత్యక్ష పరిపాలన క్రింద పెప్సూలో భీభత్సకాండ

ఐక్యప్రజాతంత్ర సంఘటన నిర్మాణానికి కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమం

["విశాలాంధ్ర" విలేఖరి]

న్యూఢిల్లీ, మే 17

ఇటీవలనే ఇండియా రాష్ట్రపతి ప్రత్యక్ష పరిపాలన క్రిందికి వచ్చిన పెప్సూ రాష్ట్రంలో తీవ్రమైన భీభత్సకాండ కొనసాగుతున్నట్లు ఇక్కడికి వార్తలు చేరుతున్నవి. అరెస్టులు, హింసాకాండ వగైరా పెద్ద యెత్తున జరుపబడుతున్నాయి.

పెప్సూలో నేడు బిస్వేదారుల (భూస్వాముల) రాజ్యం చలామణీ అవుతోంది. పోలీసు బడ్జెటు 83 లక్షల రూపాయల నుంచి, 92 లక్షల వరకు ఎగబ్రాకింది. భూస్వాములకు కౌలు రేటులో రూపాయికి దమ్మిడీ వంతున నష్టపరిహారం ఇస్తూ పెప్సు అసెంబ్లీ ఆమోదించిన చట్టం రద్దు చేయబడింది. కౌలు రేటుకు 5-8 రెట్లు నష్టపరిహారం ఇవ్వడానికి ఇప్పుడు ఆలోచనలు సాగుతున్నాయి.

భూస్వాములు బందిపోటు దొంగలకు రక్షణ ఇస్తున్నారు. కౌలుదార్లను భీభత్సకాండకు గురిచేసి, భూములనుంచి వారు తొలగిపోయేట్లు చేయడానికి ఈ బందిపోటులను భూస్వాములు ఉపయోగిస్తున్నారు.

రాష్ట్రపతి పాలనను తీసివేసి, స్వేచ్ఛగా ఎన్నికలు జరపాలని ప్రజాతంత్ర వర్గాలన్నీ కోరుతున్నాయి. "ఐక్య ప్రజాతంత్ర ప్రభుత్వాన్ని స్థాపిద్దాం" అనే నినాదంపై కమ్యూనిస్టుపార్టీ ప్రజలను సమీకరిస్తున్నది.

తక్షణ భూసంస్కరణలు అమలు పరచాలని, వర్తకాన్ని పరిశ్రమలను అభివృద్ధి చేయాలని, శరణార్థులందరికీ పునరావాసం కల్పించాలని, ప్రజాతంత్ర పద్ధతిలో స్థానిక స్వపరిపాలన నెలకొల్పాలని, కమ్యూనిస్టుపార్టీ కోరుతున్నది.

పెప్సూలో ఈ దారుణ హింసాకాండకు మూలకందమేమిటి?

గత మార్చిలో పెప్సూ అసెంబ్లీ రద్దుచేయబడి రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టబడింది. ఈ చర్యను సమర్థిస్తూ హోంమంత్రి డాక్టర్ కట్జూ పెప్సూలో 70, 80 గ్రామాలలో పోటీప్రభుత్వం నెలకొల్పబడిందని ఆరోపించారు. ఆ గ్రామాలలో రైతులు స్వంతపంచాయితీలను స్థాపించుకొన్నారని, భూమిశిస్తును కూడా వసూలు చేస్తున్నారని కట్జూ అన్నారు. బందిపోటు దొంగల ఉధృతాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. అందుచేత "శాంతియుత పరిస్థితుల పునరుద్ధరణకు" రాష్ట్రపతి పరిపాలన ప్రవేశ పెడుతున్నట్టు చెప్పుకున్నారు.

అయితే వాస్తవ పరిస్థితి ఇందుకు పూర్తి విరుద్ధంగా వుంది. అసలు పెప్సూలో బిస్వేదారులు బందిపోటు దొంగలకు ఆయుధాలిచ్చి డబ్బిచ్చి కౌలుదార్లపై ఉసికొల్పుతున్నారు. బందిపోటులకు రక్షణ ఇస్తున్నట్టు పెప్సు రాజమాత పైనే ఇటీవల ఆరోపణ జరిగింది. అధికారులలో అనేకమంది బిస్వేదారులని ఆర్థిక మంత్రి దేశ్‌ముఖ్ పార్లమెంటులో ఒక సందర్భంలో అంగీకరించారు.

పెప్సూలో ప్రజాతంత్ర ఉద్యమాన్ని అణచివేయడంద్వారా వచ్చేసారి ఎన్నికలలో కాంగ్రెసుపార్టీకి మెజారిటీ సంపాదించవచ్చునని ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది. అయితే పెప్సూ ప్రజలు వేరు విధంగా తలుస్తున్నారు.

ఐక్య ప్రజాతంత్ర సంఘటన నిర్మించాలని కమ్యూనిస్టుపార్టీ పిలుపిచ్చింది. ప్రస్తుత రాజ్యాంగ పరిధులలోనే అమలుపరచగల క్రింది కార్యక్రమాన్ని ప్రజలముందుంచింది.

కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమం

1. సంస్థానాధీశులు, భూస్వాములు భూములనుంచి కౌలుదార్లను తొలగించడాన్ని అరికడుతూ చట్టం చేయాలి.

1947 నుంచి తొలగించబడిన కౌలుదార్లకు తిరిగి వారి భూములు ఇవ్వాలి. కౌలుదార్లకు జిరాయితీ హక్కు ఇవ్వాలి. కౌలురేటు గరిష్ట ప్రమాణం పంటలో 4 వ వంతుకు మించరాదు.

2. 1940 నుంచి జిరాయితీహక్కు అనుభవిస్తున్న రైతులకు స్వంతదారు హక్కులు దఖలు పరచాలి.

3. ప్రభుత్వాధీనంలో వున్న 2,25,760 ఎకరాల బంజరు భూములను వ్యవసాయ కూలీలకు, పేద రైతులకు పంచిపెట్టాలి. అలాగే పోరంబోకులను కూడా వ్యవసాయ కూలీలకు, పేద రైతులకు ఇచ్చి, వాటిని సాగులోకి తీసుకురావటానికి సహాయపడాలి.

4. భూమి శిస్తును, నీటి తీరువనూ తగ్గించాలి. పంజాబు మార్కెటులో ధాన్యానికి ఎంత ధర గిడుతుందో పెప్సూ మార్కెటులో కూడా అంతే ధర ఇప్పించాలి.

5. కౌలువగట్టు తెగిపోతే రైతుల వద్దనుండి జుల్మానాలు వసూలు చేయరాదు.

6. సంస్థానాధీశుల బంధువులకు చెల్లించుతున్న 9½ లక్షల రూపాయల అలవెన్సులను రద్దుచేయాలి.

ఈ విధంగా సమకూరే ధనాన్ని ప్రజలపై పన్నులు తగ్గించడానికి, ఇతరత్రా ప్రజాక్షేమ కార్యాలకు వినియోగించాలి.

7. అమ్మకపు పన్ను తగ్గించాలి. ఎగుమతి, దిగుమతి వ్యాపారాలపై నిర్బంధాలను సడలించాలి.

8. కార్మికులను రిక్రూటు చేయరాదు. జీవన వ్యయానికి అణుగుణంగా కరువుభత్యం ఇవ్వాలి. సంఘ హక్కులకు, తమ డిమాండ్లకోసం పోరాడటానికి రక్షణ ఇవ్వాలి.

9. పారిశ్రామిక అభివృద్ధికి బడ్జెటులో కేటాయింపును హెచ్చించాలి. రుణాలు, సబ్సిడీలు విరివిగా ఇవ్వాలి.

బడ్జెట్‌లో నూటికి 20 వంతులు విద్యాబోధనకు కేటాయించాలి. కష్టజీవులపైన, మధ్యతరగతి ప్రజలపైనా పన్నులు తగ్గించాలి. పోలీసుఖర్చుకూడా కోతపెట్టాలి. క్రింది తరగతి ఉద్యోగుల జీతాలుపెంచి, పైతరగతి ఉద్యోగుల జీతాలు తగ్గించాలి.

బందిపోటుల ప్రమాదాన్ని తగ్గించడానికి బిస్వేదారుల ఆయుధాలకు లైసెన్సులు రద్దుచేయాలి. ఎన్నికైన పంచాయితీలక్రింద గ్రామరక్షణదళాలను నెలకొల్పాలి.

పాటియాలలో పంజాబీ యూనివర్సిటీని స్థాపించాలి. గురుద్వారాలపై ప్రజాతంత్ర కంట్రోలును చట్టంచేయాలి.

ఈ పైకోర్కెలకోసం పోరాడుతూనే రాజ ప్రముఖుల వ్యవస్థ రద్దుకోసం, సంస్థానాధీశుల ప్రివిపర్సుల రద్దుకోసం కూడా ప్రజాసంఘటన పోరాడుతుంది. ప్రప్రథమంగా ప్రివీపర్సులపై కూడా అసెంబ్లీ సభ్యులు ఓటుచేయడానికి హక్కు ఇవ్వాలని డిమాండు చేస్తుంది. నష్టపరిహారం లేకుండా బిస్వేదారి విధానం రద్దుకు రాజ్యాంగంలో అవరోధాలను తొలగించాలని కోరుతుంది.

బ్రిటిషు పెట్టుబడి స్వాధీనం చేసుకోవాలని, కామన్వెల్తునుండి వైదొలగాలని కోరుతూ, అమెరికన్ పెట్టుబడి ప్రవేశాన్ని కూడా ప్రజాసంఘటన వ్యతిరేకిస్తుంది. అన్ని దేశాలతో సమాన స్థాయిలో వ్యాపార సాంస్కృతిక సంబంధాలు పెట్టుకోవాలని కోరుతుంది.

సంపాదకుడు. ముద్రాపకుడు. ప్రచురణకర్త :— కాట్రగడ్డ రాజగోపాలరావు
ముద్రణ :— స్వతంత్ర కన్‌సర్న్సు లిమిటెడ్‌వారి స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్సు:
బకింగ్‌హాంపేట, విజయవాడ
సంపాదకవర్గం :— మద్దుకూరి చంద్రశేఖరరావు [అధ్యక్షుడు]
కంభంపాటి సత్యనారాయణ. కాట్రగడ్డ రాజగోపాలరావు

నేడే చూడండి!

శ్రీరాజేశ్వరి

కన్నతల్లి

జి.వరలక్ష్మి-నాగేశ్వరరావు-సంబియార్

వసంత-ఆర్.నాగేశ్వరరావు-పేకేటి